www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 33 బుధవారం, జూన్ 17, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad






## ఫ్రాన్స్‌లో జీ-7 సదస్సు..
# పీఎం మోడీ హాజరు

**హైదరాబాద్,జూన్ 15 :**
ఫ్రాన్స్ వేదికగా 52వ శిఖరాగ్ర జీ7 సదస్సు జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు పీఎం మోడీ సదరు సదస్సుకు హాజరైయ్యారు. ఆ తర్వాత ఎవియాన్-లెస్-బైన్స్ సరస్సు తీర ప్రాంతంలో పలువురు ప్రపంచ నాయకులతో కలిసి ప్రధాని మోడీ ఫొటోలు దిగారు. ప్రధాని మోడీతో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని, ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్, యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ, జపాన్ ప్రధానమంత్రి సనాయే టకైచి, యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా వంటి కీలక ప్రపంచ నాయకులు ఉన్నారు. జీ7 శిఖరాగ్ర సమావేశానికి భారతదేశం 13వ సారి ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగా, ప్రధానమంత్రి వరుసగా ఏడో ఈ ప్రపంచ వేదికపై పాల్గొంటున్నారు.

## సన్నరకం వరి విత్తనాలు
# సిద్ధం చేయండి

### - రైతు వేదికల వద్ద అందుబాటులో ఉంచండి

సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించండి
వ్యవసాయంలో కూడా ఎఐ, టెక్నాలజీ వినియోగం పెరగాలి
వ్యవసాయ వర్సిటీ నోడల్ ఏజెన్సీగా సాంకేతిక సహకారం
వ్యవసాయరంగంపై ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ సూచన





**హైదరాబాద్,జూన్ 15 :** ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నిర్దేశించిన వరిరకాల విత్తనాలను రైతు వేదికలో అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మిగతా2లో...




## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి
# కట్టుబడి ఉంది

- వాజ్‌పేయ్ పార్కులో స్వచ్ఛభారత్‌లో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

## చిన్న కాంట్రాక్టర్లకు
# 'ప్రజా ప్రభుత్వం' అండ

### - దశలవారీగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం:ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జూన్ 15 :** రాష్ట్రంలోని చిన్న సివిల్ కాంట్రాక్టర్ల సమస్యల పట్ల ప్రజా ప్రభుత్వం అత్యంత మానవీయ కోణంలో స్పందిస్తోందని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, సివిల్ కాంట్రాక్టర్లు డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని

మిగతా2లో...

## బిజెపికి లబ్ధి చేకూర్చేలా
# సర్ ప్రక్రియ

● కేంద్రానికి తొత్తుగా మారిన ఎన్నికల సంఘం ● బెంగాల్లో 92 లక్షల ఓట్ల తొలగింపే నిదర్శనం ● బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో పిసిసి చీఫ్ విమర్శలు



**సంగారెడ్డి,జూన్ 15 :** కేవలం బిజెపికి లాభం చేకూర్చేలా సర్ ప్రక్రియ సాగుతోందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మంగళవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

మిగతా2లో...

## కేసీఆర్ హయాంలో స్కీంలు..
# కాంగ్రెస్‌లో స్కామ్‌లు

- కరోనాలో కూడా కెసిఆర్ రైతుబంధు ఏనాడూ ఆపలేదు
- రేవంత్ ముమ్మాటికీ ఎగవేతల రేవంత్ అంటాను
- కేసులు పెట్టినా భయపడేది లేదన్న హరీష్ రావు




**కరీంనగర్,జూన్ 15 :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక కేసీఆర్ హయాంలో స్కీంలు చేపడితే కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కారు స్కాంలకు పాల్పడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఎగవేతల రేవంత్ అంటే తనపై తిమ్మాపూర్ స్టేషన్ లో కేసు పెట్టినారని, ఇటీవల నోటీసులు ఇచ్చారని, ఆయన ఎగవేతల రేవంత్ అని మరోసారి అన్నారు. రైతు బంధు రూ.19వేల కోట్లు ఎగబెట్టారని అన్నారు. కేసీఆర్ హాయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు

మిగతా2లో...

## హర్మూజ్ ఇక టోల్ ఫ్రీ
# ఏరియా

- నౌకలు స్వేచ్ఛగా వెళ్లేందుకు అనుమతి
- శుక్రవారం నాటికి పూర్తిగా తెరుచుకుంటుంది
- ఇరాన్‌పై కుదిరిన ఒప్పందాన్ని త్వరలో వెల్లడిస్తా..
- జి 7 సదస్సులో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన



**ప్యారిస్,జూన్ 15 :** ఫ్రాన్స్‌లో జీ 7 సదస్సు వేదికగా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. హార్ముజ్ శాశ్వతంగా టోల్ రహితంగా ఉంటుందని వెల్లడించారు. సమ్మిట్‌ను ఉద్దేశించి ట్రంప్ ప్రసంగం చేశారు. ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధి శుక్రవారం నాటికి పూర్తిగా తెరుచుకుంటుందని.. ఇకపై అది శాశ్వతంగా టోల్ ఫ్రీగా అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. అలాగే ఇరాన్‌తో కుదిరిన అవగాహన ఒప్పందం పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తానని.. దీనిపై ప్రత్యేకంగా మీడియా సమావేశం కూడా నిర్వహిస్తానని

మిగతా2లో...

## తెలంగాణ అభివృద్ధిపై మావరి
# పాఠాలు అవసరం లేదు

తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మా చిత్తశుద్ధి మాకుంది
హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం
తాము అడ్డుకుంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవు
అన్ని విధాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం
రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించన కిషన్ రెడ్డి




## అన్నలు లేరని అలుసు
# తీసుకుంటే ఖబర్దార్

ఇప్పుడు వారంతా మా పార్టీలోనే ఉన్నారు
సింగరేణిలో అక్రమాలను నిలదీస్తూనే ఉంటాం
బొగ్గుబాయి బాటలో కవిత వెల్లడి



# సన్నరకం వరి విత్తనాలు సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని మార్గనిర్దేశర చేశారు. భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలంలో ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశిరచారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యూరియా పంపిణీ బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎరువుల పరిస్థితిపైన అన్ని పార్టీల ఎంపీలతో ఓ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించాలని సీఎం పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# చిన్న కాంట్రాక్టర్లకు 'ప్రజా ప్రభుత్వం' అండ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేయగా, ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. చిన్న కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునే ఆర్థిక శాఖ ప్రతినెలా నిరంతరాయంగా బిల్లులను చెల్లిస్తోందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వారికి గుర్తుచేశారు. పెండింగ్ బకాయిల క్లియరెన్స్ కోసం ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందని ఆయన వివరించారు. రాష్ట్రంలో చిన్న కాంట్రాక్టర్లకు దశలవారీగా పెండింగ్ బిల్లులన్నింటినీ పూర్తిగా చెల్లించి చిన్న కాంట్రాక్టర్లను ఆదుకుంటామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. అంతకుముందు మధ్యాహ్నం కాంట్రాక్టర్ల ప్రతినిధులు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చలు జరిపారు. అనంతరం ప్రజాభవన్‌కు చేరుకుని, మంత్రి కోమటిరెడ్డితో జరిగిన చర్చల సారాంశాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు.పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన సానుకూల హామీతో తాము ఎంతో సంతృప్తి చెందామని, ఈ నెల 18న చేపట్టదలచిన 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని వాయిదా వేసుకుంటున్నట్లు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చైర్మన్ రవీందర్ రెడ్డి ప్రకటించారు. తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు అసోసియేషన్ తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు వి. సత్యమూర్తి, మాజీ జాతీయ అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు డి.వి. ఎన్. రెడ్డి, సుగుణాకర్ రావు, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రభాకర్, శ్యామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి లబ్ది చేకూర్చేలా సర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని వివరించారు. ఈ పక్రియలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డితోపాటు తన ఓటు గల్లంతు అయినా ఆశ్చర్య పోనక్కర్లేదని వ్యంగ్యంగా అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని ,అలాంటి దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు. 2002లో ఎస్ఐఆర్ పక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుతం వారికి ఓట్లు పడవనుకుంటే వాటిని తొలగిస్తుందన్నారు. తమ ఓట్లు క్షేమంగా ఉండాలంటే బీఎల్ఏ కీలకంగా పని చేయాల్సి ఉంటుందని చెప్పారు. రాజకీయాల్లో తనకు దామోదర రాజనర్సింహ ఓనమాలు నేర్పించారని గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో అతికొద్దిమంది నిజాయితీ పరుల్లో మీనాక్షి నటరాజన్ ఒకరని పేర్కొన్నారు. అకారణంతోనే ఆమె రాజ్యసభ నామినేషన్ పత్రాన్ని తిరస్కరించారని తెలిపారు. బీజేపీ వాళ్లకి కనికరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం అధికారంలో ఉండి చక్రవర్తుల్లా ఉండాలని బీజేపీ నేతలు అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మీ కంటే పెద్ద చక్రవర్తులే నేలమట్టం అయ్యారు.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు ఎంత..? అని ప్రశ్నించారు. అధికారం శాశ్వతం అనుకుంటే.. వారు మూర్ఖులే అవుతారన్నారు.

దేవుళ్లకు ఎవరు వ్యతిరేకం కాదు.. కానీ దేవుడి పేరు చెప్పనిదే బీజేపీ వాళ్లకు ఓట్లు పడవన్నారు. ఏడాదిలో చాలాసార్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పూజలు నిర్వహిస్తారని.. కానీ దేవుళ్ల పేరుతో తాము ఓట్లు అడిగమన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని.. ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారంటూ కేంద్రంపై టీపీసీసీ చీఫ్ నిప్పులు చెరిగారు. ఇకపోతే జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెనుక బీజేపీ ఉందని టీపీసీసీ చీఫ్ విమర్శించారు. కమలం పార్టీ ఆడించినట్టే.. ఆయన ఆడుతున్నారని ఆరోపించారు. మీ సానుభూతి తమకేం అవసరం లేదని పవన్‌కు స్పష్టం చేశారు. మీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని పవన్‌కు సూచించారు. తెలంగాణ వచ్చినప్పుడు 10 రోజులు అన్నం తినలేదని పవన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ 12 ఏళ్లలో తెలంగాణకు ఏం చేశారో చిట్టా ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. కేంద్రం నుంచి రాష్టానికి ఇంకా నిధులు రావాల్సి ఉందన్నారు. విభజన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదంటూ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు మీరు సబర్మతి కట్టుకో వచ్చు.. తాము మూసి ప్రక్షాళన చేస్తామంటే నిధులు ఇవ్వరని అసహనం వ్యక్తం చేశారు. వీటికి సమాధానం చెప్పాలంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్పష్టం చేశారు. ఓ వైపు బీజేపీ, మరో వైపు బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని పేర్కొన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ, టీజీఐఐసీ చీఫ్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలో స్కీంలు..కాంగ్రెస్‌లో స్కామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ఆపలేదని గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లా అల్గునూర్ లో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదు తో పాటు సర్ పై విస్తృత స్థాయి సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావుకు అల్గునూర్ లో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పని కేసీఆర్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి లాంటి స్కీంలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తే సివిల్ సప్లైలో, సింగరేణిలో, హామ్ రోడ్లలో, పిల్లలకు అన్నం పెట్టే గుడ్లలో, బట్టలలో స్కాంలు రేవంత్ సర్కాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉపాధి కూలీలకు రూ.12వేలు ఇవ్వడం లేదని, మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న రేవంత్ కుటుంబం కోటీశ్వరులు అవుతున్నారని విమర్శించారు. జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ సంక్షేమ మంత్రులకు తెలియకుండా స్కాంలు జరుగుతున్నాయని, జిల్లా పరువు పోతుందని, రూ.2వేల కోట్ల స్కాం జరిగినా వారికి తెలియలేదని, ఇందులో ఎనుమల వారిదే రాజ్యం నడుస్తోందన్నారు. పతకాల అమలుకు ఖజానా లేదంటున్న రేవంత్ ఫుట్ బాల్ ఆటకి, అందాల పోటీలకు, వాస్తు పేరుతో సచివాలయ పనులకు, పలుచోట్ల క్యాంపు ఆఫీసులకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నాడని, ఆయనకు రైతులు, మహిళల పట్ల, పేదల పట్ల మనస్సు లేదని విమర్శించారు. మన సొమ్మును ఇతర రాష్టాల్లో ప్రకటనలకు, ఎన్నికలకు, ఢిల్లీకి పంపిస్తున్నాడని ఆరోపించారు. కమీషన్లు రావని పేదల పథకాలు అమలు చేయడం లేదని, కమీషన్లు వచ్చే పనులను రేవంత్ చేపడుతున్నాడని విమర్శించారు. ఓట్లు పెట్టి దేవుణ్ణి మోసం చేసిన ఎగువేతల రేవంత్ రెడ్డి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను. మోసం చేస్తున్నాడని అన్నారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని



ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున కాంగ్రెస్ కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. వడ్లుకొనే తెలివిలేని రేవంత్ బీఆర్ఎస్ ని మొలకెత్తనివ్వనని అంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ పరిస్థితి ఆయనకు అర్థమైందని, ఆయన పని అయిపోయినందునే అధికారులు ఆయన మాట వినడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలిచి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు మనస్పూర్తిగా ఉద్యమం చేసినారని, 2001లో అన్నీ జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను గెలుపొందిన నియోజకవర్గములో కరుడుగట్టిన కార్యకర్తలున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదకొండు గంటలకు తగ్గిందని, రైతు డిస్కంను ప్రవేశపెట్టి ఆరు ఏడు గంటలకే కుదించనున్నారని తెలిపారు. రైతు డిస్కం పేరిట సోలార్, విండ్ పవర్ ఇచ్చేలా చూస్తున్నారని, రాత్రి పూట కరెంటు ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. రైతుల ఉసురు తీసేందుకు రైతు డిస్కంలను తీసుకురానున్నారని ఆరోపించారు. ఇలాంటి రేవంత్ కి రైతులు ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రైతులు సైతం కేసీఆర్ ని గుర్తు చేస్తున్నారని, రేవంత్ కి ఓటు వేసేందుకు సిద్దంగా లేరని ఆన్నారు. రీఎంబర్స్ మెంట్ ని నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలల్లో సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. బలహీన వర్గాల పిల్లలంటే రేవంత్ కి ఇష్టం లేదన్నారు. ఇప్పటి వరకు సీఎం, మంత్రులు రీ ఎంబర్స్ మెంట్ విషయం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నత విద్యకు 30లక్షల మంది విద్యార్థులు దూరమై ఒక తరం వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తున్న రేవంత్ సర్కారు పేద విద్యార్థులకు ఇవ్వడానికి మనస్సు రావడం లేదని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన రేవంత్ కేవంల 16వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్టాన్ని సస్యశ్యామం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, 23 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందంచినట్లు తెలిపారు. ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు పూర్తి చేసినట్లు, పిల్ల కాలువలు అక్కడక్కడా పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చున్నారు. ప్రతీ 20 ఏళ్లకోసారి ఓటరు జాబితా సవరణ (సర్) ని ఎన్నికల కమిషన్ చేపడుతుందని, దీనిపై బీఆర్ఎస్ కార్యకర్తలు జాగ్రత్త గా ఉండాలని తెలిపారు. విచారణ సమయంలో అధికారుల వెంట బీఆర్ఎస్ బూత్ ఇంచార్జీలు ఉండాలని సూచించారు. రివిజన్ సమయంలో ఇతర పార్టీల వారి పేర్లను తొలగించే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా గమనించాలని తెలిపారు. ఈ సమావేశమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు, ఇంచార్జీ రవీంధర్ రావు, కార్పోరేటర్ కాల్వ మల్లేశం, నాయకులు రవీందర్ సింగ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, చల్ల హరిశంకర్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్, సిద్దం వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉంది

**విజయవాడ,జూన్ 15 :**కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. ఒక రోజు పర్యటనలో భాగంగా విజయవాడ చేరుకున్న ఆయన.. నగరంలోని వాజ్‌పేయీ పార్కులో స్వచ్ఛభారత్‌లో భాగంగా చీపురు పట్టి చెత్త ఊడ్చారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి పార్కులో మొక్కలు నాటారు. అనంతరం పార్క్‌కు వచ్చిన వాకర్స్‌తో ముచ్చటించారు. దేశంలో అత్యధిక కాలం సేవలందించిన ప్రధానిగా.. నరేంద్ర మోదీ చరిత్రలో నిలిచిపోయారన్నారు. 2014కు ముందు భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత క్షీణ దశలో ఉం దని.. మోదీ ప్రధాని అయ్యాక అత్యంత వేగంగా అభివృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థగా భారత్ రూ పాంతరం చెందిందని పేర్కొన్నారు. రైల్వే ఎలక్ట్రిఫికేషన్ జరిగిన రెండో దేశం భారత్ అని వివరిం చారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు 8 రెట్లు పెరిగాయి. అమరావతి కోసం హడ్కో నుంచీ రూ.11వేల కోట్లు ఇచ్చామన్న జోషి.. అమరావతి కనెక్ట్ చేస్తూ ప్రత్యేక రైల్వే లైన్ కోసం నిధులు సమకూర్చినట్లు గుర్తుచేశారు. రాష్ట్ర అబివృద్ధి కోసం చంద్రబాబు, పవన్, మాధవ్ కలిసి బాగా పని చేస్తున్నారని ప్రహ్లాద్ జోషి కితాబిచ్చారు. రాజధాని అమరావతికి రోడ్, రైల్వే కనెక్టివిటీ పెంచుతున్నామని వెల్లడించారు.అమరావతి అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్టు చెప్పారు.

# హార్మూజ్ ఇక టోల్ ఫ్రీ ఏరియా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.ఇరాన్‌తో కుదిరిన ఈ ఒప్పందాన్ని అమెరికా కాంగ్రెస్ పరిశీలనకు పంపనున్నట్లు ట్రంప్ చెప్పారు. ఈ ఒప్పందంలో ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోదని స్పష్టంగా పేర్కొన్నామని వెల్లడించారు. ఇరాన్‌తో చర్చల తొలి దశ విజయవంతంగా పూర్తైందని.. రెండో దశ చర్చలు మరింత వేగంగా పూర్తవు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరాన్ ఒప్పందానికి సంబంధించిన పూర్తి పాఠ్యాన్ని అధికారిక కార్యక్రమంలో విడుదల చేస్తానని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ మధ్య ఇటీవల కుదిరిన శాంతి ఒప్పందం ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. ముఖ్యంగా హార్మూజ్ జలసంధి పునఃప్రారంభం ప్రపంచ ఇంధన మార్కెట్లకు ఊరటనివ్వనుంది. ఇదిలా ఉండగా.. ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ కీలక ప్రకటన చేసింది. అమెరికాతో ఒప్పందం అనంతరం ఇరాన్‌కు చెందిన చమురు ట్యాంకర్లు, ఇతర వాణిజ్య నౌకలు మళ్లీ సముద్ర మార్గంలో ప్రయాణాలు ప్రారంభించాయని వెల్లడించింది. అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధనం సడలింపుకు ఇది సంకేతమని పేర్కొంది. ప్రస్తుతం మూడు ఇరానియన్ చమురు ట్యాంకర్లు ఉత్తర హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తుండగా.. మరో రెండు నౌకలు అవసరమైన సరుకులు, పశువుల మేతతో దక్షిణ ఇరాన్ నౌకాశ్రయాల వైపు వెళ్తున్నాయని ఇరాన్ మీడియా తెలిపింది. ఏప్రిల్ 13 నుంచి అమల్లో ఉన్న అమెరికా నౌకాదళ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ నౌకల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అయితే తాజా ఒప్పందంతో ఆ దిగ్బంధనాన్ని ఎత్తివేసే పక్రియ అమలులోకి వచ్చిందని ఇరాన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామం ప్రపంచ చమురు సరఫరా వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ద

# తెలంగాణ అభివృద్ధిపై మావరి పాఠాలు అవసరం లేదు

**న్యూఢిల్లీ,జూన్ 15:** తెలంగాణ అభివృద్ధిపై తమకెవరూ పాఠాలు చెప్పాల్సిన పనిలేదని, ఎవరి కోసమో తాము తెలంగాణ అభివృద్ధికి పాటుపడడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మిగతా మెట్రో రైలు ప్రాజెక్టుల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం సహకారమందిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. సాంకేతిక, ఆర్థిక విషయాలపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ప్రాజెక్టులు సాకారమవుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విమర్శల నేపథ్యంలో దిల్లీలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. తాను వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని చెప్పారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి అనేక మార్పులను రాష్ట్రానికి కేంద్రం సూచించిందన్నారు. ప్రాజెక్టులను దొడ్డిదారిన ఆపే సంస్కృతి భాజపాకు లేదని.. కాంగ్రెస్‌కే ఉండొచ్చని వ్యాఖ్యానించారు. ఎవరి కోసమూ ప్రాజెక్టులను అడ్డుకోబోమన్నారు.తెలంగాణ అభివృద్ధి పట్ల మాకు చిత్తశుద్ధి ఉంది. గతంలో మెట్రో ఫేజ్-1కు కేంద్రం రూ.1,250 కోట్లు మంజూరు చేసింది. అనాలోచితంగా, దుందుడుకు ధోరణిలో సీఎం మాట్లాడటం సమంజసం కాదు. నాతో పాటు ప్రధాని మోదీ, కేంద్రానికి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదు. మేం రేవంత్‌రెడ్డికి కాదు.. తెలంగాణ ప్రజలకు జవాబుదారీ. రాష్ట్ర అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేశాం.. ఇప్పుడూ పనిచేస్తాం. ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్నారు. తెలంగాణ బిడ్డగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశాను. దిల్లీకి వచ్చి రెండుసార్లు ధర్నా చేశాం. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్‌లో ఆమరణ దీక్ష విరమించా. రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, నేడు రేవంత్‌రెడ్డికి లేఖలు రాశా. రేవంత్ కోరితే కాకుండా.. కేంద్ర ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టింది. తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్న ఆయన.. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ ఏమీ అవసరం లేదన్నారు. అభివృద్ధి అంశంలో తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# అన్నలు లేరని అలుసు తీసుకుంటే ఖబర్దార్

**మంచిర్యాల,జూన్ 15 :** తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తలపెట్టిన భూగర్భగని వద్ద 'బొగ్గుబాయి' కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని ఆవరణలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన కవిత, టీఆర్ఎస్ శ్రేణులు, కార్మికసంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. గేట్లను తోసుకొని కవిత, పార్టీ శ్రేణులు గని ఆవరణలోకి దూసుకెళ్లారు. 'బొగ్గ బాయి' కార్యక్రమంలో తమను అడుగడుగునా సింగరేణి యాజమాన్యం అడ్డుకుంటుందని, కార్మికులతో కలిసి గేట్ మీటింగ్ పెట్టుకునే హక్కు తమకు ఉందని ఈ సందర్భంగా



కవిత అన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికులకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించకుండా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. అడవిలో అన్నలు లేరని సింగరేణి యాజమాన్యం కార్మికులను వేధిస్తోందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కవిత మాట్లాడుతూ.. 'గతంలో రాహుల్, రేవంత్, భట్టి సింగరేణిలో పర్యటించలేదా? కార్మికుల సమస్యలు తెలుసుకుంటే తప్పేంటి?. పోలీసులను పెట్టుకుని ఎన్నిరోజులు అధికారంలో ఉంటారు?. కార్మికుల సమస్యలపై టీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది' అని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అడవిలో అన్నలు ఉంటే.. అప్పట్లో ఇక్కడ ధైర్యం ఉండేది. సింగరేణి అధికారులు పద్ధతిగా పనిచేసేవారు. అడవిలో అన్నలు లేరని, అడిగే దిక్కులేదని.. సింగరేణి యాజమాన్యం అనుకుంటోంది. కానీ, అడవిలో అన్నలందరూ ఇప్పుడు టీఆర్ఎస్‌లోనే ఉన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తే వెంటాడుతాం అని అన్నారు.

# అటవీ ప్రాంతమైనా అక్షరాస్యతలో ములుగు ముందంజ.

- ◆ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 50 సైకిళ్ల పంపిణీ.
- ◆అమ్మకు అక్షరమాలతో మహిళల్లో విద్యా చైతన్యం.
- ◆సేవా కార్యక్రమాలతో సమాజంలో వెలుగులు నింపాలి.
- ◆రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క













**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 16 (పీపుల్స్ న్యూస్)**
వెనుకబడిన, అటవీ ప్రాంత జిల్లాగా పేరుగాంచిన ములుగు జిల్లా విద్యా రంగంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని, విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ సహకారంతో జిల్లా వ్యాప్తంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 50 సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు తో కలిసి హాజరై విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లా నిరక్షరాస్యత అధికంగా ఉన్న వెనుకబడిన జిల్లా అయినప్పటికీ జిల్లా అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సమిష్టి కృషి ఫలితంగా ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో 99.30 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో మొదటి స్థానం, ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రంలో రెండో స్థానం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తోందని, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ సహకారంతో 50 సైకిళ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.కరోనా కాలం నుంచి ఇప్పటి వరకు మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు సైకిళ్లు తదితర సేవా కార్యక్రమాలతో సమాజానికి అండగా నిలుస్తున్న రోటరీ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మారుమూల గ్రామాలు, అటవీ ప్రాంతాల్లో నివసించే విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. జిల్లాలో సేవా, సహాయ కార్యక్రమాలు, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం చేపట్టిన "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం రాష్ట్రంలో మహిళా అక్షరాస్యతకు కొత్త దిశానిర్దేశం చేస్తోందన్నారు. చదువురాని 12 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులను గుర్తించామని, మొదటి విడతగా 6 లక్షల మందికి లిటరసీ పరీక్షలు నిర్వహించగా 83.33 శాతం మంది ఉత్తీర్ణత సాధించడం విశేషమన్నారు. ఇప్పుడు మరో 6 లక్షల మందిని పరీక్షలకు సిద్ధం చేస్తున్నామని, భవిష్యత్తులో వారందరినీ పదో తరగతి పరీక్షలకు కూడా సిద్ధం చేసే కార్యాచరణ చేపడుతున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో నిరక్షరాస్యత లేకుండా ప్రతి మహిళను అక్షరాస్యత వైపు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా కష్టపడి చదవాలని, విద్యను కేవలం బట్టీ పట్టే విధంగా కాకుండా ప్రతి సబ్జెక్టును లోతుగా అర్థం చేసుకుని నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం సంతోషకరమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతామని తెలిపారు.విద్యార్థులకు పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తే విద్యాభ్యాసంపై మరింత దృష్టి పెట్టే అవకాశం ఉంటుందని చెప్పారు. జిల్లాలో విద్యా అభివృద్ధికి సహకరించే సంస్థలు మరింత ముందుకు రావాలని కోరుతూ, విద్యార్థులకు సైకిళ్ల పంపిణీకి ముందుకొచ్చిన రోటరీ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, డీఈఓ సిద్ధార్థ రెడ్డి, డీఐఈఓ వీరేంద్ర కుమార్, రోటరీ క్లబ్ ప్రతినిధులు చంద్రమౌళి, గణేష్, ఇతర సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు డివిజన్‌లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనం ప్రారంభం



**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 16(పీపుల్స్ న్యూస్)**
విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో మంజూరైన ఇసుజు డి-మ్యాక్స్ ఎస్-క్యాబ్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్‌టీ) వాహనాన్ని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. భిక్షపతి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలు, బ్రేక్‌డౌన్ పరిస్థితులు, నిర్వహణ పనులు, దెబ్బతిన్న డీటీఆర్‌ల తరలింపు, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం వంటి అత్యవసర సేవలను మరింత వేగంగా అందించేందుకు ఈ వాహనం ఉపయోగపడుతుందని తెలిపారు.ములుగు డివిజన్ పరిధిలోని మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యుత్ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో ఈ వాహనం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, వినియోగదారుల సంతృప్తిని పెంపొందించేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి. నాగేశ్వరరావు డివిజనల్ ఇంజనీర్, ఎన్. వేణుగోపాల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, మహేందర్ ఏఈ కమర్షియల్, కృష్ణారావు ఏఈ టెక్నికల్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పస్ర పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్



**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 16 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ అధికారులతో కలిసి పస్ర పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో కలియ తిరుగుతూ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో 5ఎస్ విధానాన్ని అవలంబించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే పిర్యాదు దారులతో మర్యాదగా నడుచుకోవాలని రిసెప్షన్ సిబ్బందిని ఆదేశించారు.రానున్నది వర్షాకాలం అయినందున అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనపుడు ప్రజలకు తోడుగా ఉండాలని, ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి అని ఆదేశించారు. వరదలు సంభవించినపుడు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్ పసర సీఐ దయాకర్ లు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో గిరిజనేతరుల శాంతియుత నిరసన ధర్నా

## -- బంద్ విజయవంతం







**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 16 (పీపుల్స్ న్యూస్)**
ఏటూరునాగారం స్థానిక రైతుల, గిరిజనేతరుల భూములను అక్రమంగా ఆక్రమించడాన్ని నిరసిస్తూ, మంగళవారం నాడు ఏటూరునాగారంలో స్థానిక జెఏసి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ప్రదర్శన బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది.ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కొంతమంది గిరిజనులు, పురాతన కాలం నుండి ఇక్కడి స్థానిక గిరిజనేతర రైతులు సాగు చేసుకుంటున్న సొంత భూములలో అక్రమంగా చొరబడి గుడిసెలు వేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా భూమి మా హక్కు "గిరిజనేతరుల ఐక్యత వర్ధిల్లాలి" అనే నినాదాలతో కూడిన భారీ బ్యానర్లతో స్థానిక గిరిజనేతర నేతలు, ప్రజలు వందల సంఖ్యలో తరలివచ్చి వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.అక్రమంగా నిర్మించిన గుడిసెలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు శాంతి యుత ధర్నాకు దిగారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేం దుకు ఐదు మండలాలకు చెందిన భారీ పోలీస్ బలగాలు రంగం లోకి దిగి గట్టి బందోబస్తును ఏర్పాటు చేశాయి.ఈ సందర్భంగా స్థానిక నేతలు మాట్లాడుతూ మేము ఇక్కడ తరతరాలుగా కలిసిమెలిసి జీవిస్తున్నాము. అన్నదమ్ముల్లా ఉన్న ఈ సమాజంలో, బయటి ప్రాంతాల నుండి వచ్చిన కొందరు వ్యక్తులు మా భూములను అక్రమంగా ఆక్రమించుకుం టూ గొడవలు సృష్టిస్తున్నారు.ప్రభుత్వం ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఈ అక్రమ గుడిసెలను తొలగించి, స్థానిక రైతులకు న్యాయం చేయాలి." అని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జెఏసి కమిటీ నాయకులు, పెద్ద సంఖ్యలో గిరిజనేతర రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులలో పోలీసుల తనిఖీలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 16 ( పీపుల్స్ న్యూస్)**
జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో గణపురం మండలంలోని ఫర్టిలైజర్ షాపులలో సీసీఎస్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా షాపులలోని స్టాక్ రిజిస్టర్లు, విత్తనాల నిల్వలను పరిశీలించారు. గడువు ముగిసిన విత్తన ప్యాకెట్లు, నకిలీ విత్తనాలు, విడి విత్తనాల విక్రయాలు చేయరాదని, ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని షాపు యజమానులకు సూచించారు.వ్యవసాయదారులను మోసగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా విత్తనాల విక్రయాలు నిర్వహించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.వ్యవసాయదారులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, అనుమానాస్పద విత్తనాల విక్రయాలపై సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

# తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగింత



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 16 (పీపుల్స్ న్యూస్) :**
తప్పించుకుని తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను మంగళవారం జీడిమెట్ల పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు.వివరాల ప్రకారం... 11 గంట ప్రాంతంలో జీడిమెట్ల పిఎస్ పరిధిలోని గాంధీనగర్ బస్ స్టాప్ ప్రాంతంలో బీహార్ కు సంబంధించిన ఇద్దరు మగ పిల్లలు అధర్ మరియు శివాన్స్ వారి తల్లిదండ్రుల నుంచి తప్పించుకొని తప్పిపోయి ఆ ఏరియాలో కనబడగా అటువైపునే వెళుతున్నటువంటి ఆటో డ్రైవర్ అన్నటువంటి శ్రీకాంత్ అనే వ్యక్తి శ్రీకాంత్ అనే వ్యక్తి వారిద్దరి పిల్లల్ని ఆదరించి వారిద్దరిని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ తీసుకురావడం జరిగింది తదుపరి జీడిమెట్ల పోలీస్ సిబ్బంది వారి వివరాల కోసం వారిద్దరి ఫోటోలను వివిధ గ్రూపులలో మరియు వివిధ వ్యక్తులతో సంప్రదింపు జరిపి న కొన్ని నిమిషాల వ్యవధిలోనే వారి పేరెంట్స్ చెప్పడం జరిగింది అంతేకాకుండా ఆటో డ్రైవర్ అయినటువంటి శ్రీకాంత్ బాధ్యతగా వ్యవహరించి పిల్లలని వారి తల్లిదండ్రులకు అప్పగించాలా చేసినందుకు గాను జీడిమెట్ల ఎస్ హెచ్ ఓ అతనికి శాలువా కప్పి సన్మానించారు.

# చేగుంట నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏఈ వెంకట అప్పారెడ్డి



**చేగుంట జూన్ 16** చేగుంట మండలంలోని 33/11కేవీ సబ్ స్టేషన్ లో వర్షాకాలం మరమ్మత్తుల కారణంగా చేగుంట మండలంలోని చందాయిపేట,కాసన్పల్లి సబ్టేషన్ల పరిధి లో గల గ్రామాలకు బుధవారం అనగా 17-శీ6-2026 ఉదయం 7గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని చేగుంట ఏఈ వెంకటప్ప రెడ్డి తెలపడం జరిగినది దీనికి ప్రజలు సహకరించాలనివారు కోరారు.

# జప్తి శివనూర్ శివాలయానికి 101000 రూపాయలు విరాళం,చేగుంట ఉప సర్పంచ్ రఫీ

**చేగుంట జూన్ 16**



నార్సింగ్ మండలం జప్తి శివనూర్ గ్రామం లో గల అతి ప్రాచీన దేవాలయం ఐనటువంటి (పుట్టు లింగం)గా గావించబడుతున్న శివాలయం నిర్మాణానికి చేగుంట గ్రామ ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ 101000/- అక్షరాల ఒక లక్ష ఒక్క వేయి రూపాయలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ,చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, గ్రామ పెద్దలు పరుశరములు,రాములు, తదితరలు పాలుగొన్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**చేగుంట జూన్ 16** చేగుంట మండలం పులిమామిడి గ్రామానికి చెందిన గజ్వేల్ అరవింద్ తండ్రి స్వామి,వయసు 20 సం.లు,కులం ముదిరాజ్,వృత్తి ప్రైవేటు జాబు, రోజు మాదిరిగానే తేదీ 15-06-2026 నాడు డ్యూటీకి వెళ్లి తిరిగి అదే రోజు రాత్రి 10:30 గంటలకు తన బైకుపై బయలుదేరి ఇంటికి వెళుతుండగా మార్గ మధ్యలో ఇబ్రహీంపూర్ వడ్డెర కాలనీ వద్ద రోడ్డుపైన ఎలాంటి ఇండికేటర్లు వేయకుండా నిర్లక్షంగా అపి ఉన్న ట్రాక్టర్ కనబడక అట్టి ట్రాక్టర్ కు వెనుకల ఢీకొనగా ముఖానికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయినాడు, ఇట్టి విషయములో మృతుని తల్లి గజ్వేల్ రేణుక ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చేతన్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినైనది

# ఎండిపోతున్న పొలాలు ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు



**చేగుంట జూన్ 16**
చేగుంట పట్టణ కేంద్రంలో,పంటలను కాపాడుకోవడానికి సాగు నీటి సమస్య ఒక ఎత్తు అయితే.. విద్యుత్ సరఫరా మరో ఎత్తు. ప్రస్తుతం వరి నారు దశలో ఉంది. కరెంట్ సరఫరాలో పదేపదే అంతరాయం కలగడం వల్ల పొలాలకు నీళ్లు సరిగా పారడంలేదు. కానీ కరెంటోళ్ల నిర్వాకంతో సాగునీటికి తిప్పలు తీరడంలేదు. బోర్లు, బావుల్లో ఉన్న కొద్దిపాటి నీటిని కరెంట్ సమస్యతో నీళ్లు అందక పొలాలు ఎండిపోతున్న అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 826.34 కోట్ల రూపాయల చెల్లింపులు

## -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్,జూన్,16,**
మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి అంకంలో ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఈనాటికి 93,373 మంది రైతుల నుంచి 4,08,008,480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, అందులో 79,147 మంది రైతులకు 826.34 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిందని ,జిల్లా వ్యాప్తంగా 473 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసి వేశామన్నారు. రైతులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యాన్ని చివరికింది వరకు కొనుగోలు చేస్తామని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# ములుగు డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 16 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడా కుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహిఒచిన జిల్లా స్థాయి బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఎ లు), ముఖ్య సారించాలని కోరారు.ఓటర్ల జాబితా సవరణలో నిజమైన ఓటర్లు ఇబ్బందులు పడకుండా పార్టీ శ్రేణులు ప్రజలకు అండగా నిలవాలని, బీఎల్ఏలు హ్యాండ్బుక్లోని మార్గదర్శకా లను క్షుణ్ణంగా అధ్యయనం చేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. "మనం బూత్లో గెలిస్తే రాష్ట్రంలో గెలిచినట్లే" అనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సంఘం చేపట్టే ప్రత్యేక సమగ్ర సవరణలో ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్లకు







కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని అన్నారు. బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల వ్యవస్థకు వెన్నెముకలాంటివారని, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు, గిరిజనులు, అణగారిన వర్గాల ఓటర్ల నమోదు, తొలగింపుల ధృవీకరణపై ప్రత్యేక దృష్టి సహాయం అందించాలని, పేదలు, వృద్ధులు, గిరిజనులు, మైనారిటీలు, వలస కార్మికులు వంటి బలహీన వర్గాల ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సీతక్క సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగా కళ్యాణి, పార్టీ నాయకులు, బీఎల్ఏలు, ముఖ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి.

- ◆మెగా జాబ్ మేళా విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- ◆నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం
- ◆జూన్ 17న జరిగే మెగా జాబ్ మేళా నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి
- ◆జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు





**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 16 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 17వ తేదీ బుధవారం ఇంచర్లలోని ఎం.ఆర్. గార్డెన్లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా--2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారు లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, ఐపీఎస్తో కలిసి ఇంచర్లలోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమ ప్రాంగణంలో తాగునీరు, భోజనం, కూర్చునే వసతి, పార్కింగ్, షెడ్ తదితర ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.70కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొనే ఈ మెగా జాబ్ మేళాలో విద్యార్హతలు, నైపుణ్యాల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నందున కంపెనీల వారీగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి, అభ్యర్థులు సులభంగా ఇంటర్వ్యూలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, డీఎస్పీ రవీందర్, తహసీల్దార్ విజయభాస్కర్, సీఐ దయాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల తోగు గుత్తి కోయ గూడెంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన ములుగు జిల్లా ఎస్పీ

**- గుత్తి కోయ గుంపులలో కనీస మౌలిక సదుపాయల కల్పనకు తనవంతుగా సహకరిస్తారని హామీ**



**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 16 ( పీపుల్స్ న్యూస్)**
అధికారులతో కలిసి ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ మండల తోగు గుత్తి కోయ గుంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ గుత్తి కోయ పెద్దల నుంచి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున పస్ర సర్కిల్ పరిధిలోని గుత్తి కోయ విద్యార్థులకు పస్ర సిఐ ఆధ్వర్యంలో స్కూలు బ్యాగ్ లు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలియచేశారు. దానితో పాటు గుత్తి కోయ గుంపులు అడవులలో ఉన్నందున అటవీ శాఖ పరిధి లో ఉన్నందున వాటికి పూర్తి స్థాయిలో రోడ్డు వేయలేమని, కానీ రాకపోకలకు వీలుగా ఉండేలా మట్టి రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వీలైనన్ని సోలార్ లైట్ లు కూడా పెట్టిస్తామని హామీ ఇచ్చారు. గుత్తి కోయ ప్రజలు ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుండి వచ్చి నందున వారికి కులం సర్టిఫికెట్ లు జారీ చేసే అంశం తమ పరిధిలో లేదని, అయినప్పటికీ ప్రభుత్వం దృష్టికి, మంత్రి సీతక్క దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు. రేపు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నందున గుత్తి కోయ యువత అట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇవే కాక వారికి ఎప్పుడూ ఎటువంటి సహాయం కావలసి వచ్చినా స్థానిక ఎస్సై, సిఐ లను సంప్రదించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్కూలు బ్యాగ్ లు పంపిణీ చేసి, అనంతరం యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేశారు.తదనంతరం మండల తోగు పాఠశాల ఆవ రణలో ఎస్పీ డీఎస్పీ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ము లుగు డీఎస్పీ రవీందర్, పస్ర సిఐ దయాకర్,తాడ్వాయి ఎస్సై జగ దీష్, ఎస్సై తాజుద్దీన్, నార్లపూర్ ఎస్సై కమలాకర్ పాల్గొన్నారు

# గ్రామం లో ప్రభుత్వ బడి కే పంపాలని ఏకగ్రీవ తీర్మానం..

**- ప్రైవేట్ బడులు వద్దు.. మన గ్రామ పభుత్వ ం బడులే ముద్దు...**
**అంటూ గ్రామం లో తీర్మానం.**
**- ఏకీభవించిన గ్రామ పంచాయతీ పాలకవర్గం**










(వెంకటాపూర్ )ములుగు జిల్లా ప్రతినిధి ,జూన్16(పీపుల్స్ న్యూస్)
నల్లగుంట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ బడులను పరిరక్షించుటకు కొరకు బడికి వెళ్లే పిల్లలకు తల్లిదండ్రులను ప్రైవేటు బడి కి పంపకుండా గ్రామం లోని ప్రభుత్వ బడి కి పంపే విధంగా గ్రామ సభ లో గ్రామ పెద్దల సమక్షం లో,పాల కవర్గం సమక్షం లో ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ మరియు ఉప సర్పంచ్ మోరే లింగస్వామి లు మాట్లాడుతూ గ్రామం లోకి ప్రైవేటు వాహ నాలను రాకుండా కట్టుదిడ్డమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే మన గ్రామ ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన గ్రామ ప్రజలందరిని చెప్పారు. గ్రామం లోని విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలు మరియు గ్రామ పాలకవర్గం విద్యార్థుల తల్లిదండ్రులు ఏకమై ప్రభుత్వ బడి కే వెళ్లాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మోరె లింగస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,వార్డు మెంబర్లు పొనగంటి రవి,తంగళ్ళపల్లి శ్రీధర్,పిన్ రెడ్డి రమణ రెడ్డి,విద్యార్థుల తల్లిదండ్రులు రామగిరి శ్రీనివాస్,గ్రామ పెద్దలు మందల ప్రభాకర్ రెడ్డి, పోలుదాసరి రవి,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉజ్జయిని మహంకాళి బోనాలు 2026
## - జాతర షెడ్యూల్ ఇదే!



**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆషాడ మాస బోనాల జాతర షెడ్యూల్ ఖరారైంది. ఈ షెడ్యూల్‌ను ఆలయ ఛైర్మన్, అర్చకులు తెలంగాణ రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. జులై 19న సాయంత్రం 4 గంటలకు అమ్మవారి ఎదుర్కోలు ఉంటుందని, ఆగస్టు 2న ఉదయం 4 గంటలకు ప్రధాన బోనాల ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. ఆగస్టు 3న ఉదయం ఎనిమిదిన్నరకు రంగం తర్వాత పదిన్నరకు అమ్మవారి గజవాహన ఊరేగింపు జరగనున్నట్లు తెలిపారు.తెలంగాణ, పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ అర్చకులు మంత్రిని కోరారు. బోనాల జాతరకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు.తెలంగాణ బోనాలు : తెలంగాణాలో ఆషాడంలో జరిగే అతిపెద్ద పండుగ బోనాలు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల నిలుస్తోంది. ఆషాడమాసంలో కొత్తగా వివాహమైన అమ్మాయి పుట్టింటికి వెళ్లడం మన ఆచారం. ఇదే నేపథ్యంలో నిత్య పెళ్లి కూతురు అయిన అమ్మవారు ప్రతి ఆషాడ మాసంలో తన పుట్టింటికి వస్తారని భక్తుల నమ్మకం. దీనిని దృష్టిలో ఉంచుకొని భక్తులు పండుగ రోజుల్లో అమ్మవారిని దర్శించుకొని కన్న కుమార్తె తమ ఇంటికి వస్తుందనే భావంతో భక్తి శ్రద్ధలతో బోనాల పేరిట నైవేద్యాన్ని సమర్పిస్తారు. సికింద్రాబాద్?లోని ఈ ఆలయం సుమారు 200 సంవత్సరాల క్రితం నాటిదని స్థానికుల విశ్వాసం. ఈ ఆలయంలో శక్తికి, అధిదేవత అయిన మహంకాళి అమ్మవారు కొలువై ఉంటారు.ఆలయ విశేషాలు - స్థల పురాణం : సికింద్రాబాద్?లోని ఈ ఉజ్జయిని మహంకాళి ఆలయాన్ని 1815లో నిర్మించారు. సికింద్రాబాద్ పాత బోయిగూడ ప్రాంతానికి చెందిన సురటి అప్పయ్య బ్రిటిష్ ఆర్మీలో పనిచేసేవారు. ఆయన 1813 సంవత్సరంలో ఉద్యోగ రీత్యా మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి బదిలీ అయ్యారు. బదిలీ జరిగిన కొన్నిరోజుల్లోనే ఉజ్జయిని ప్రాంతంలో కలరా వ్యాధి వ్యాపించింది. దీంతో వేలాది మంది మరణించారు.అదే సమయంలో సైనికుడిగా చేస్తున్న అప్పయ్య సహోద్యోగులతో కలిసి ఉజ్జయినిలోని మహంకాళి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ ప్రాంతంలో కలరా మహమ్మారి బారినుంచి ప్రజలను కాపాడి, పరిస్థితులను చక్కబెడితే సికింద్రాబాద్?లో (లష్కర్?లో) ఆలయాన్ని నిర్మించి దానిలో అమ్మవారిని ప్రతిష్ఠిస్తానని మొక్కుకున్నారు.తగ్గుముఖం పట్టిన కలరా : తన బిడ్డలను ఎల్లవేళలా కాపాడే తల్లి కరుణ వల్ల కొన్ని రోజుల్లోనే ఆ ప్రాంతం సాధారణ స్థితికి చేరుకుంది. అక్కడ కలరా వ్యాధికి గురైన వారంతా కోలుకున్నారు. పరిస్థితులు కళ్లారా చూసిన అప్పయ్య అమ్మవారి దయవల్లే ఇదంతా జరిగిందని విశ్వసించారు. అప్పయ్య, అతని మిత్రులు 1815లో అక్కడి నుంచి సికింద్రాబాద్?కు వచ్చారు. తమ మొక్కుబడి గురించి కుటుంబ సభ్యులకు వివరించారు.మహంకాళికి తాత్కాలిక ఆలయం : కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు వారితో కలిసి పాత బోయిగూడ బస్తీకి దూరంగా ఉండే ఖాళీ ప్రదేశంలో ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రాంతంలో కట్టెలతో తయారు చేసిన మహంకాళి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఉజ్జయిని మహంకాళిగా నామకరణం చేసి పూజలు ప్రారంభించారు.బావిలో మాణిక్యాల అమ్మవారి విగ్రహం : ఆలయ నిర్మాణం జరుగుతున్న సందర్భంగా జాతరకు తరలివచ్చే భక్తుల కోసం నీటి సౌకర్యం కల్పించేందుకు పక్కనే పాడుబడి ఉన్న బావిని పునరుద్ధరించారు. ఈ సమయంలో వారికి మాణిక్యాల అమ్మవారి ప్రతిమ లభించింది. ఆ ప్రతిమను మహంకాళి అమ్మవారి విగ్రహం పక్కనే ప్రతిష్ఠించి మాణిక్యాల అమ్మవారిగా నామకరణం చేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆలయం దినదిన ప్రవర్ధమానమవుతూ తలమానికంగా నిలిచింది. అమ్మవారి ఆలయం ఎప్పుడు భక్తులతో కళకళలాడుతూ ఉంటుంది.

# హైదరాబాద్ మెట్రో విస్తరణపై బీఆర్ఎస్ అసత్య ప్రచారం మానుకోవాలి

**-- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్**



బాలానగర్ జూన్ 17 ( పీపుల్స్ న్యూస్)
తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉండి మెట్రో రెండో దశను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన బీఆర్ఎస్‌కు, కేవలం 18 నెలల ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా మండిపడింది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ మాట్లాడుతూ, హైదరాబాద్ మెట్రో విస్తరణ విషయంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మెట్రో ఫేజ్-2 పూర్తిగా పక్కన పెట్టారు. 2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మెట్రో ఫేజ్-1లోని 69 కిలోమీటర్ల మార్గాన్ని మాత్రమే పూర్తి చేసిందని, కానీ 2014లోనే కేంద్రం ఆమోదించిన మెట్రో ఫేజ్-2లోని 67 కిలోమీటర్ల విస్తరణ పనులకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని కాంగ్రెస్ పేర్కొంది. ఎయిర్‌పోర్ట్ మెట్రో కేవలం శంకుస్థాపనకే పరిమితం. 2018లో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో రైలును తీసుకువస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసినప్పటికీ, ఆ తర్వాత ఆరు సంవత్సరాల పాటు ఒక్క పిల్లర్ కూడా నిర్మించలేదని విమర్శించారు.

**బీహెచ్ఈఎల్--లక్డీకాపూల్ కారిడార్ నాగోల్--ఎల్బీనగర్ విస్తరణ**

ఓల్డ్ సిటీ మెట్రో ప్రాజెక్టులు అన్నీ బీఆర్ఎస్ హయాంలోనే నిలిచిపోయాయని ఆరోపించారు. ఓల్డ్ సిటీ మెట్రోకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల ఓల్డ్ సిటీ మెట్రో మార్గం విషయంలో గత ప్రభుత్వం రాజకీయ, మతపరమైన కారణాలతో జాప్యం చేసిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మత పెద్దలతో చర్చించి, 103 మసీదులు మరియు దర్గాలకు ఎలాంటి నష్టం జరగకుండా అలైన్‌మెంట్ ఖరారు చేసిందని తెలిపారు.
టెండర్ల ప్రక్రియ కూడా ప్రారంభమైనట్లు వెల్లడించారు.

**-- 18 నెలల్లోనే మెట్రో విస్తరణకు వేగం....**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 18 నెలల్లోనే మెట్రో విస్తరణపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రధాన ప్రాజెక్టుల పురోగతి ఇలా ఉంది: రాయదుర్గం -- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో (31 కి.మీ): డీపీఆర్ సవరణ పూర్తి చేసి, రూ.6,250 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపించారు.
-- ఓల్డ్ సిటీ మెట్రో (5.5 కి.మీ) అలైన్‌మెంట్ ఖరారు చేసి టెండర్ల ప్రక్రియ ప్రారంభించారు. జేబీఎస్ -- శామీర్‌పేట్ మెట్రో (22 కి.మీ):
సమగ్ర సర్వే పూర్తి చేసి, రాష్ట్ర వాటా కింద రూ.4,800 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు.

**-- మియాపూర్ కనెక్టివిటీ సమస్య....**

ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్ లింక్‌ను మూడు నెలల్లోనే పూర్తి చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జాప్యం మెట్రో ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం 50 శాతం వరకు నిధులు అందించాల్సి ఉన్నప్పటికీ, తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులను అడ్డుకుంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. "డబుల్ ఇంజన్ ప్రభుత్వం" పేరుతో ప్రజల మద్దతు పొందిన బీజేపీ ఎంపీలు హైదరాబాద్ మెట్రో విస్తరణకు అదనపు నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.

**-- ప్రతిపక్షాలకు కాంగ్రెస్ సూటి ప్రశ్నలు.....**

పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క కిలోమీటర్ మెట్రో విస్తరణ కూడా చేయని బీఆర్ఎస్‌కు విమర్శించే హక్కు ఉందా? రూ.1.2 లక్షల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టుపై చూపిన శ్రద్ధ, హైదరాబాద్ మెట్రోపై ఎందుకు చూపలేదు? హైదరాబాద్‌ను ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది పడే నగరంగా మార్చింది ఎవరి పాలన? అని ప్రశ్నించారు.

**-- 2030 నాటికి 250 కి.మీ మెట్రో నెట్‌వర్క్ లక్ష్యం....**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు మెట్రో విస్తరణ అత్యంత కీలకమని స్పష్టం చేశారని, 2030 నాటికి 250 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్ లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని తెలిపారు. ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలను మానుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, లేకపోతే ప్రజలే తగిన తీర్పు ఇస్తారని కాంగ్రెస్ హెచ్చరించింది.

# అత్యవసర విభాగాల్లో వీల్?చైర్లే పడకలు
## - అరచేతిలో రోగుల ప్రాణాలు




**హైదరాబాద్:** నగరంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రుల్లోని అత్యవర విభాగాల వైఖరి మారడం లేదు. అత్యవసరంగా చికిత్స అందించాల్సిన గోల్డెన్? అవర్ సమయంలో జాప్యం ఏర్పడుతోంది. రోగులకు సరిపడా పడకలు లభించకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో తరచూ అరగంట, గంట వరకు పేషెంట్లు అంబులెన్స్?లోనే ఉండిపోవాల్సిన దుస్థితి నెలకొంటోంది. ఈ క్రమంలో వీల్? ఛైర్లు, స్ట్రెచర్లే పడకలుగా మారుతున్నాయి. తగిన ప్రణాళిక లోపించడంతో అత్యవసర వైద్యంలో అలసత్వం కనిపిస్తోంది. ఈ మేరకు ఆయా ప్రభుత్వ దవఖానాల దగ్గర ఈనాడు - ఈటీవీ భారత్? క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది.రోగి ఆర్థిక పరిస్థితిని చూసి : గాంధీ, నిమ్స్, ఉస్మానియా ఆసుపత్రుల్లోని అత్యవసర విభాగాల్లో పడకలకు తీవ్రంగా కొరత ఉంటోంది. ఐసీయూలోకి తీసుకెళ్లి ఎమర్జెన్సీ వెంటిలేటర్ ద్వారా చికిత్స అందించాల్సి ఉందంటే ఇక అంతే సంగతి. ఎమర్జెన్సీ బ్లాకుల్లోకి వచ్చే పేషెంట్లలో 50 శాతం వరకు పలు ప్రైవేట్ హాస్పిటళ్ల నుంచి రిఫర్? చేసినవారే ఉంటున్నారు. ప్రైవేట్? ఆసుపత్రులు పేషెంట్ల పేరిట ఉన్న ఇన్సూరెన్స్? పరిధి లేదా బిల్లులు చెల్లించడానికి చేతనయ్యేదాకా వైద్యం అందిస్తున్నారు. తీరా ఆ పరిస్థితి దాటిపోయాక నిమ్స్?కు గానీ, ఇతర ప్రభుత్వ దవఖానాలకు గానీ తరలించి చేతులు దులుపుకుంటున్నారు. ?రోగుల చావులు తమ ఖాతాలో పడతాయని! : ఇలాంటి ప్రైవేట్ హాస్పిటళ్ల వ్యవహారం గతంలో వైద్య ఆరోగ్య శాఖకు తెలియడంతో తీవ్రంగా స్పందించింది. రోగి ఆర్థిక స్థితి ఆధారంగా మధ్యలో చికిత్సను నిలిపివేసి, ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించే వాటి పట్ల కఠిన చర్యలు అమలు చేస్తామని అధికారులు హెచ్చరించారు. అయితే, దీనికి సంబంధించిన కార్యాచరణ మాత్రం నేటికీ ప్రారంభించలేదు. దీంతో ప్రైవేటు దవాఖానాలు ఇప్పటికీ అదే తీరు కొనసాగిస్తున్నాయి. అయితే, విషమంగా ఉన్న రోగులు చనిపోతే, ఆ లెక్కలు ఆయా హాస్పిటళ్ల ఖాతాలో పడతాయి. ఈ ఉద్దేశంతోనే పలక్?లోకి చేర్చి, చికిత్స పూర్తయిన తర్వాత ఆయా విభాగాలకు గంట, రెండు గంటల వ్యవధిలో తరలించాలి. రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్?(ఆర్?ఎంఓ)లు క్షేత్ర స్థాయిలో ఈ బాధ్యతలు నిర్వర్తించాలి. అత్యవసర విభాగానికి సంబంధించి నిమ్స్?లో 100 పడకలు, ఉస్మానియాలో 50, గాంధీలోనూ 50 పడకలు ఉన్నాయి. ఇందులో 10 నుంచి 20 శాతం పడకలను కొత్తగా వచ్చే పేషెంట్ల కోసం ఖాళీగా ఉంచుకోవాలి. కానీ, ఇలా జరగడం లేదు. పలుమార్లు 24 నుంచి 48 గంటల వరకు రోగులు ఈ పడకల్లోనే ఉండిపోతున్నారు. గుండెపోటు, పక్షవాతం వంటి ఎమర్జెన్సీ కేసులకు కూడా చికిత్స అందించడానికి జాప్యం జరుగుతోంది. ఈ తరహా కేసుల్లో ప్రతి క్షణం ఎంతో కీలకం. ఏ మాత్రం ఆలస్యమైనా ప్రాణాలకే ప్రమాదం.ఆయా ఆసుపత్రుల్లో వెలుగు చూసిన సమస్యలునిమ్స్ హాస్పిటల్?లోని అత్యవసర విభాగంలో 100 పడకలు ఉన్నాయి. అయినా అవి ఎటూ చాలడం లేదు. పడక కోసం 2 నుంచి 3 గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితి. మరో దారిలేక స్ట్రెచర్‌పైనే రోగులకు చికిత్సలు అందిస్తున్నారు.గుండెలో నొప్పితో పాటు ఇతర సమస్యలతో గాంధీ ఆసుపత్రికి తీసుకొచ్చిన ఓ పేషెంట్?కు అత్యవసర విభాగంలో చికిత్స అందించేందుకు పడకలు లేకపోవడంతో వీల్ ఛైర్‌పైనే వైద్యం అందించారు. మరో రోగి సైతం పడక కోసం వీల్‌ఛైర్‌పైనే నిరీక్షిస్తూ కనిపించారు.ఇద్దరు రోగులు కాళ్లు విరిగి ఉస్మానియా ఆసుపత్రిలోని అత్యవసర విభాంగంలో చేరారు. పడకలు లేకపోవడంతో స్ట్రెచర్?పైనే పడుకోబెట్టారు. ఇద్దరు పేషెంట్లకు ఒకే స్టాండును మధ్యలో ఉంచి సెలైన్లు ఎక్కించారు. రెండు గంటలయినా వారికి పడకలు దొరకలేదు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**భువనగిరి అర్బన్, జూన్ 16 :** భువనగిరి పట్టణ పరిధిలోని హుస్నేనాబాద్‌లో గల కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాల (కేజీబీవీ)ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించి జరిగిన అడ్మిషన్ల వివరాలు, ఎన్ని కొత్త అడ్మిషన్లు వచ్చాయని, విద్యార్థినుల హాజరు శాతం ఎలా ఉందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. రిపేర్ పనులు నెమ్మదిగా సాగుతున్న విషయంపై ఆరా తీసి ఆలస్యానికి గల కారణాలను తెలుసుకుని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను



అందుబాటులో ఉంచాలని సూచించారు. పాఠశాల స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేసి అక్కడ నిల్వ ఉంచిన బియ్యం, పప్పు కూరగాయలునాణ్యతను పరిశీలించారు.విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వంట నూనె ప్యాకెట్లపై ఉన్న గడువు తేదీలను పరిశీలించి, కాలపరిమితి ముగిసిన వస్తువులు వినియోగించరాదని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశీలించిన కలెక్టర్, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా, చెత్తాచెదారం పేరుకుపోకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలోని బాగా ఏర్పాటు చేయాలని పరిశీలించి విద్యార్థుల వసతులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి జిల్లాకు మంచి పేరు తేవాలని విద్యార్థులు చేయించారు కల్పించాలని అధికారులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా విద్యాధికారి భిక్షపతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బంగారు ఆభరణాల దొంగతనం కేసు లో నింధితుడు అరెస్టు




**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 16 (పీపుల్స్ న్యూస్) :** ట్రావెల్స్ బస్సులో జరిగిన బంగారు ఆభరణాల దొంగతనం కేసును ఖైరతాబాద్ పోలీసులు ఛేదించి, దొంగిలించబడిన సొత్తును రికవరీ చేశారు. వివరాల ప్రకారం....... ఆంధ్రప్రదేశ్ నుండి సంగారెడ్డి జిల్లాకు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తుండగా, సుమారు 62 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్న హ్యాండ్‌బ్యాగ్ కనిపించకుండా పోయిందని బాధితుడు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా, దర్శి గ్రామం మండలానికి చెందిన తాతపూడి తెల్ల రాజా అలియాస్ రాజు (48) గా గుర్తించారు. విచారణలో నిందితుడు తాను చేసిన నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుండి దొంగిలించబడిన సుమారు 62 గ్రాముల పూర్తి బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణలో నిందితుడు గతంలో కూడా పలు చోట్ల ఇటువంటి ఆస్తిపాస్తుల దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది. అతనిపై కూకట్‌పల్లి , పేట్ బషీరాబాద్, నరసరావుపేట (ఆంధ్రప్రదేశ్), కృష్ణా లంక (ఆంధ్రప్రదేశ్), పంజాగుట్ట, ఎల్బీనగర్, సైఫాబాద్ పోలీస్ స్టేషన్లలో పలు కేసులలో నింధితుడని తేలింది. ఈ కేసును పంజాగుట్ట డివిజన్ ఇన్‌చార్జ్ ఏసిపి కె. సంజయ్ కుమార్ పర్యవేక్షణలో, ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ బి. వెంకట్ రెడ్డి , ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎమ్. బాలస్వామి నేతృత్వంలో క్రైమ్ టీమ్ విజయవంతంగా ఛేదించి, సొత్తును రికవరీ చేసింది. కేసును విజయవంతంగా ఛేదించినందుకు క్రైమ్ టీమ్ ప్రతిభను అభినందించారు.

## ఘనంగా బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్,జూన్ 16 (పీపుల్స్ న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డి. పోచంపల్లి వాస్తవ్యులు 'బొంగునూరి విష్ణువర్ధన్ రెడ్డి' జన్మదినం సందర్భంగా దుండిగల్ 294 డివిజన్‌లోని డబుల్ బెడ్రూమ్ కాలనీలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీ రేణుక అమ్మవారు శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయాల నిర్మాణానికి రూ. 2,90,000/- విరాళంగా అందించడం అభినందనీయమని మహేష్ దారా అన్నారు. సమాజ సేవ పట్ల ఆయనకున్న నిబద్ధత, భక్తి, దాతృత్వం మరెందరికో ఆదర్శమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఆయనకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి, శంకర్ గౌడ్, కాలనీ వాసులు ఆనంద్, దుర్గేష్, సువర్ణ, నాగపుష్ప, వైష్ణవి, రేవతి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## 'అండర్‌గ్రౌండ్ కార్మికుల సర్వేస్ పోస్టుల కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటం'


**రుద్రంపూర్, జూన్ 16 :** అండర్‌గ్రౌండ్ కార్మికులను సర్వేస్ జనరల్ అసిస్టెంట్లుగా మార్చే విషయంలో రాజీలేని పోరాటం చేస్తున్నది ఏఐ టీయూసీ యూనియన్ మాత్రమేనని పీవీకే-5 గని పిట్ కమిటీ పేర్కొంది. మంగళవారం పీవీకే-5 గనిలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. కార్మికులను



తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ఇతర సంఘాలు మానుకోవాలని కోరారు. ఇటీవల పీవీకే-5 గనిలో జరిగిన ఐఎన్‌టీయూసీ గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీపై చేసిన విమర్శలను వారు ఖండించారు. ఐఎన్‌టీయూసీ నాయకులు చేపట్టబోయే పోరాటాలు యాజమాన్యంపైనా, రాష్ట్ర ప్రభుత్వంపైనా లేక ఇతర కార్మిక సంఘాలపైనా అన్న విషయాన్ని కార్మికులకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. డిపెండెంట్ వారసుల నియామకాల కోసం ఏఐటీయూసీ అనేక పోరాటాలు నిర్వహించిందని, ఈ విషయంలో ఐఎన్‌టీయూసీ పాత్ర ఏమిటో వెల్లడించాలని ప్రశ్నించారు. అలాగే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.56 వేల కోట్ల బకాయిల అంశంపై, అలాగే మెడికల్ బోర్డు నిలిపివేతపై ఉప ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై ఐఎన్‌టీయూసీ తన వైఖరిని వెల్లడించాలని కోరారు. పీవీకే-5 గనిలో సొంతింటి స్థలాల సమస్యపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన హామీ అమలుపై కూడా ఐఎన్‌టీయూసీ నాయకులు స్పందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 40 లక్షల టన్నుల బొగ్గు మాయం అంశంపై వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. మణుగూరులో సర్వేస్ పోస్టులు తమ వల్లే వచ్చాయని చెప్పుకుంటున్న ఐఎన్‌టీయూసీ నాయకులు, కొత్తగూడెం ప్రాంతంలో మాత్రం ఎందుకు సర్వేస్ పోస్టులు సాధించలేకపోతున్నారో కార్మికులకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ఈఐటీ ప్రకారం కొత్తగూడెం ఏరియాలో గని కార్మికులకు 270 సర్వేస్ పోస్టులు ఇప్పిస్తే, ఐఎన్‌టీయూసీ నిర్వహించే పాలాభిషేక కార్యక్రమంలో ఏఐటీయూసీ కుందువాలతో పాల్గొంటామని ప్రకటించారు. ఇతర కార్మిక సంఘాలపై విమర్శలకు పరిమితం కాకుండా కార్మిక సమస్యల పరిష్కారానికి దోహదపడే విధంగా పోరాటాలు నిర్వహించాలని ఐఎన్‌టీయూసీకి సూచించారు. ఈ సమావేశంలో పిట్ కార్యదర్శి, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సందీప్ సెత్, పిట్ ఉపాధ్యక్షులు ఎస్.నాగేశ్వరరావు, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జ్ సాయి పవన్, సేఫ్టీ కమిటీ సభ్యులు రామచందర్, సురేందర్ రెడ్డి, సంజీవ్, ప్రశాంత్, హరికృష్ణ, ఉర్దు కృష్ణ, సురేష్, రవీందర్, రాజేష్, కోటేశ్వరరావు, మహేష్, రామారావు, కార మోహన్, మదనయ్య, ముబారక్, మేకల శీను, మహేష్, సంతానం తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉంది

- బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా పేద బ్రాహ్మణులకు అండగా నిలుస్తాం
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- పరిషత్ ఉపాధ్యక్షుడు పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్



**బాలానగర్ జూన్ 17 ( పీపుల్స్ న్యూస్)**
బ్రాహ్మణ సమాజ అభ్యున్నతి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పనిచేస్తోందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్, డా. సత్యం శ్రీరంగం నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సమాజ సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా అమలవుతున్న పథకాలపై విస్తృతంగా చర్చించారు. అర్హులైన పేద బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయ కార్యక్రమాలు అందుబాటులోకి తీసుకురావడంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కీలక పాత్ర పోషిస్తోందని పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ తెలిపారు. స్థానిక బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలు, అవసరాలను వినతిపత్రం రూపంలో అందజేయగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ "ప్రజాప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. బ్రాహ్మణుల అభివృద్ధి, ఆర్థిక సాధికారత కోసం కూడా ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉంది. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు. అలాగే బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చేపడుతున్న సేవలను అభినందించిన ఆయన, పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ నాయకత్వంలో పరిషత్ మరింత బలోపేతమై బ్రాహ్మణ సమాజానికి విశేష సేవలు అందిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్ర ఆచార్య, హరిహర క్షేత్రం చైర్మన్ మూర్తి, సుబ్బా రావు, పంచగంగేశ్వర్, శ్రీరంగం శ్రీనివాసాచార్యులు, కొండపాక కృష్ణమాచార్యులు, శ్రీరంగం శేషాచార్యులు, కాండూరి మోహన్, శ్రీరంగం కృష్ణమాచార్యులు, శ్రీరంగం మోహన్, అభినయ్, చక్రపాణి తదితర బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు

- H.NO.2-22-311/A/1, అక్రమ నిర్మాణ కు కొమ్ముకాసిన కొందరు.
- ప్రభుత్వం ఆదాయాన్ని అక్రమార్కుల జేబుకి.
- Go2 అనుమతులు తీసుకొని అక్రమంగా మరో 3 అంతస్తులు
- అక్రమ నిర్మాణ దారులు ఆడిందే ఆట పాడింది పాట.
- బుట్టదాఖలు అవుతున్న ఫిర్యాదులు.
- టౌన్ ప్లానింగ్ అధికారుల వాటా ఎంత.







**కూకట్ పల్లి : జూన్ 16 (పీపుల్స్ న్యూస్)**
ఆల్వేల్ కాలనీ సర్కిల్ 51 పరిధిలో అక్రమ నిర్మాణం దారులు ఆగడాలకు అంతులేకుండా పోతోంది. వారికి అధికారుల అండదండలు ఉండడంతో సర్కిల్ 51 పరిధిలోని పలు ప్రాంతాలలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మామూళ్ళ మత్తు కు అలవాటు పడిన కొందరు అధికారులు, కిందిస్థాయి సిబ్బంది అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ అందినకాడికి దండు కుంటూ బల్దియా ఖజానాకు గండి కొడుతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రధానంగా సర్కిల్ 51 పరిధిలోని అడ్డగుట్ట ప్రాంతాలలో నిర్మాణ దారులు ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన అవి బుట్టదాఖలు అవుతున్నాయి. సర్కిల్ 51 పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న అధికారులపై ఎన్ని ఆరోపణలు వస్తున్నా అవేమీ పట్టనట్లు నిమ్మకు నీరెత్తినట్లు చందంగా వ్యవహరిస్తున్న తీరు స్థానికులకు విస్మయాన్ని కలిగిస్తోంది. అధికారుల తీరు రూటు మారక పోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా పలుకుబడి కలిగిన నిర్మాణ దారులు అధికార పార్టీ నాయకుల అండదండలతో సంబంధిత అధికారులకు అడిగినంత ముడుపులు అందజేసి యథేచ్ఛగా అంతస్తుల పై అంతస్తులు కడుతున్నారని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. అవినీతి అధికారులు, అక్రమ నిర్మాణ దారులపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించడం పోవడంతో వారి ఆగడాలకు అడ్డుకట్ట పడడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను గుర్తించి అందుకు పాల్పడే వారిపై కొరడా ఝుళి పించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆదాయానికి మించిన ఆస్తుల పై సుంకరి నరహరి రావుపై కేసు నమోదు.



**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూన్ 16 (పీపుల్స్ న్యూస్) :**
తెలంగాణ, సర్వే ఛ ల్యాండ్ రికార్డ్స్, మల్టీ జోన్-xx డిప్యూటీ డైరెక్టర్ శంకరి నరహరి రావు తన సర్వీసు కాలంలో అవినీతి పద్ధతులు ,, అనుమానాస్పద మార్గాల ద్వారా తనకు తెలిసిన ఆదాయ వనరులకు మించి ఆస్తులు కూడబెట్టినందున, ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేశారు. మంగళవారం అతని నివాసంలో అతని బంధువులు, బినామీలు ఇతర సహచరులకు చెందిన మరో 9 ప్రదేశాలలో సోదాలు నిర్వహించారు. సోదాల సందర్భంగా, రంగారెడ్డి జిల్లాలోని ఐదు ఖాళీ స్థలాలకు, మహేశ్వరంలోని 1.24 ఎకరాల వ్యవసాయ భూమికి, పుప్పాలగూడలోని ఒక బహుళ అంతస్తుల భవనంలో



2,500 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఒక నివాస ఫ్లాట్‌కు, నరసింగిలోని ఒక బహుళ అంతస్తుల భవనంలో ఒక్కొక్కటి 1,860 చదరపు అడుగుల విస్తీర్ణం గల రెండు నివాస ఫ్లాట్లకు, మరియు రాజేంద్ర నగర్‌లోని ఒక బహుళ అంతస్తుల భవనంలో 1,377 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఒక నివాస ఫ్లాట్‌కు సంబంధించిన పత్రాలు లభించాయి. ఇంకా, గచ్చిబౌలిలోని టీఎన్‌జీఓస్ కాలనీలో ఉన్న ఒక జీ3 భవనం మరియు చిత్రినాకలో ఉన్న ఒక జీ2 నివాస భవనం కూడా గుర్తించబడ్డాయి.ఇంకా, ఏఓ ఇంట్లో సుమారు రూ. 1.54 కోట్ల నిరర నగదు, రూ. 2.29 కోట్ల బ్యాంకు నిల్వలు, రూ. 5.04 కోట్ల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, దాదాపు 1.3 కిలోల బంగారు ఆభరణాలు, 8 కిలోల వెండి లభ్యమయ్యాయి. ఏఓ భార్య పేరు మీద ఉన్న రెండు లాకర్లను కూడా గుర్తించారు, దర్యాప్తు క్రమంలో వాటిని తెరవనున్నారు. అదనంగా, ఒక కియా కేరెన్స్ స్మార్ట్‌ప్లస్ జి1.5 6ఎంటి (పి) కారు కూడా లభించింది. సోదాల సమయంలో గుర్తించిన ఆస్తుల మొత్తం విలువ రూ. 13,05,67,100 ఈ స్థిరాస్తుల మార్కెట్ విలువ, పత్రాలలోని విలువ కంటే చాలా రెట్లు ఎక్కువగా ఉంటుందని అంచనా.అదనపు ఆస్తుల తదుపరి ధృవీకరణ జరుగుతోంది. కేసు దర్యాప్తులో ఉంది. నిందితుడైన అధికారిని జ్యుడిషియల్ రిమాండ్ కోసం నాంపల్లిలోని ఎస్పీఈ ఛ ఏసీబీ కేసుల ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ముందు హాజరుపరుస్తున్నారు. ఏదైనా ప్రభుత్వ అధికారి లంచం డిమాండ్ చేసిన పక్షంలో, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్, అనగా 1064ను సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఏసీబీ తెలంగాణను వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (తెలంగాణ ఏసీబీ), మరియు ట్విట్టర్ (ఎతెలంగాణ ఏసీబీ) వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా సంప్రదించవచ్చు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ఏసీబీ క్యూఆర్ కోడ్ కూడా ప్రదర్శించబడుతుంది. బాధితుడు/ఫిర్యాదుదారుడి పేరు, వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.



# ప్రజలు ఇబ్బందులు పడకుండా పోలీసు శాఖ అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది

## - రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్









**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూన్ 16 (పీపుల్స్ న్యూస్) :** వర్షాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడకుండా పోలీసు శాఖ అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వర్షాకాలంలో నీటి నిల్వలు, పట్టణ వరదలు, ట్రాఫిక్ అంతరాయాల నివారణకు చేపడుతున్న చర్యలపై మంగళవారం మల్కం చెరువు వద్ద అత్యవసర సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో క్షేత్రస్థాయి పర్యటనలో రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, హైడ్రా కమిషనర్ రంగనాథ్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి, ఇరిగేషన్, హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖల ఉన్నతాధికారులు, ఇంజనీర్లు , ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ,. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసి, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేయాలని సూచించారు. అన్ని శాఖలు సమిష్టిగా పనిచేసి సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నగరంలోని లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ మార్గాల్లో పోలీసు సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని డీజీపీ ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేలా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడా అలసత్వం లేదా నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా ప్రజల భద్రతను ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. వర్షాకాలం పూర్తయ్యే వరకు రాష్ట్రవ్యాప్తంగా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎటువంటి లోటు ఉండకూడదని డీజీపీ ఆదేశించారు. పోలీస్, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, హైడ్రా , ఇతర శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమన్నారు. సమావేశంలో అనంతరం మల్కం చెరువు, ఖాజాగూడ సరస్సు, మండికుంట, గురునాథ్ చెరువు, మియాపూర్ పరిసర ప్రాంతాల్లోని చెరువులు, బయోడైవర్సిటీ జంక్షన్ పరిసర ప్రాంతాలు, కొండాపూర్ , ఇతర వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రత్యేక ఇంజనీరింగ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు క్షేత్రస్థాయి పర్యటన చేశాయి. నీటి ప్రవాహ మార్గాలు, ఆక్రమణలు, డ్రైనేజీ అనుసంధానాలు, నీటి నిల్వలకు కారణమవుతున్న అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అదేవిధంగా తక్షణ చర్యలు అవసరమైన అంశాలను గుర్తించి వెంటనే పరిష్కరించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా దీర్ఘకాలిక, శాశ్వత పరిష్కారాలపై నివేదికలను సమర్పించనున్నట్లు అధికారులు వివరించారు. నీటి నిల్వలు, పట్టణ వరదలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల భద్రత, సౌకర్యాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నాయని పునరుద్ఘాటించారు.

# త్వరలో ముత్తంగిలో అంబేద్కర్ భవనం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్‌చెరు, జూన్ 16;** పటాన్‌చెరు నియోజకవర్గం ముత్తంగి గ్రామంలో అత్యాధునిక వసతులతో అంబేద్కర్ భవనాన్ని నిర్మించనున్నట్లు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) వెల్లడించారు. మంగళవారం ఆయన ముత్తంగి గ్రామంలో పర్యటించి, గ్రామ పరిధిలోని ఎంక చెరువు సమీపంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామస్తులందరి ఆమోదంతో 200 గజాల విస్తీర్ణంలో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. అన్ని వసతులతో కూడిన ఈ భవన నిర్మాణ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ డీఈ రామారావు, గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, యాదయ్య, మేరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, సందీప్, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాలార్ జంగ్ మ్యూజియం 75వ ప్లాటినం జూబ్లీ వేడుకలు











**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, జూన్ 16 (పీపుల్స్ న్యూస్) :** సాలార్ జంగ్ మ్యూజియం 75వ ప్లాటినం జూబ్లీ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సాలార్ జంగ్ మ్యూజియం ప్రాంగణంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. భారతీయ శాస్త్రీయ సంగీతం, గజల్ సాహిత్యం , సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రముఖ గాయని లలిత ఆనంద్ గజల్ సంగీత విభావరిని నిర్వహించి తన మధుర గానంతో సంగీతాభిమానులను మంత్రముగ్ధులను చేశారు. ఆమె ఆలపించిన గజల్స్ సభికుల నుంచి విశేష ఆదరణ పొందాయి. ఈకార్యక్రమంలో భాగంగా లలిత ఆనంద్ , “రంజిష్ హీ సహీ” (రాగ్ యమన్), “ఏ కుచ్ అబ్ర్” (రాగ్ బిలావల్), “ఖాతిల్ తే ఐత్బార్” (రాగ్ భూపాలి), “ఝుకీ ఝుకీ సీ నజర్” (రాగ్ కాఫీ), “ఆజ్ జానే కీ జిద్ నా కరో” (రాగ్ యమన్) వంటి ప్రసిద్ధ గజల్స్‌ను ఆలపించారు. ఆమె గానంలో శాస్త్రీయ సంగీత మాధుర్యం, గజల్ సాహిత్యంలోని భావాన్ని , రాగాల సౌందర్యం సమ్మిళితమై ప్రేక్షకులను సంగీతానుభూతిలో ముంచెత్తాయి. ఈ గజల్ సంగీత కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో సంగీత ప్రేమికులు, కళాభిమానులు, సాహిత్యాభిమానులు హాజరై ప్రతి గీతాన్ని ఆస్వాదించారు. గాయని లలిత ఆనంద్ గారి అద్భుత గాన ప్రదర్శనకు ప్రేక్షకులు పలుమార్లు కరతాళ ధ్వనులతో అభినందనలు తెలియజేశారు. సాలార్ జంగ్ మ్యూజియం 75 సంవత్సరాల సాంస్కృతిక, చారిత్రక వారసత్వాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ప్లాటినం జూబ్లీ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సంగీత కార్యక్రమం భారతీయ సంగీత సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్ తో పాటు రాష్ట్ర బి సి, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజిద్ హుస్సేన్ ఎమ్మెల్యే, మీర్జా రహమత్ ఎమ్మెల్సీ, ఇతర ప్రముఖులు, ఉన్నతాధికారులు, కళా మరియు సాహిత్య రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు సాలార్ జంగ్ మ్యూజియం భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోందని, ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు సంగీతం, కళలు మరియు సాహిత్య పరిరక్షణకు దోహదపడటమే కాకుండా యువతలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు కళాకారులను సత్కరించి, పాల్గొన్న అతిథులు , ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు

# క్యాన్సర్ తో బాలుడి పోరాటం .

## - స్నేహ హస్తం కోసం ఎదురుచూపు

**పాపన్నపేట,జూన్,16,** చిన్న పిల్లలకు జ్వరం వస్తేనే తల్లితండ్రులు బయపడుతారు లేదా జ్వరం తగ్గేందుకు వైద్యుడికి చూపిస్తారు. అదే మహమ్మారి వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే అ కుటుంబ బాధ వర్ణణాతీతం. మెదక్ జిల్లాలో అరేండ్ల బాలుడు బ్లడ్ క్యాన్సర్ వ్యాధి బారిన పడడంతో అ కుటుంబానికి దిక్కు తోచని పరిస్థితి నెలకొంది. పాపన్న పేటకు చెందిన మంగళి సాయిబాబ – శోభ దంపతుల 6 ఏండ్ల కుమారుడు యువన్ష 2024 నుండి మహమ్మారి కాన్సర్ తో బాధపడుతున్నాడు. క్యాన్సర్ వ్యాధి వైద్యానికి గ్రామం నుండి



హైదరాబాద్ కు వెళ్ళాలి. అ కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక,వైద్యానికి తోచినంత తగు సాయం చేసే దాతలు చరవాణి నెంబర్ 8096106545 కు ఫోన్ పే లేదా సంప్రదించాలని తల్లితండ్రులు వేడుకుంటున్నారు .

# ట్రాఫిక్ సిగ్నల్స్ ను తప్పనిసరిగా అనుసరించాలి






**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 16 (పీపుల్స్ న్యూస్) :** ట్రాఫిక్ సిగ్నల్స్ ను తప్పనిసరిగా అనుసరించాలని మల్కాజిగిరి, తిరుమలగిరి డివిజన్, ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు అన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్–1, మల్కాజిగిరి కె. రాహుల్ రెడ్డి ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రకాశ్ నగర్, బేగంపేట్‌లోని శాంసంగ్ డివిజనల్ కార్యాలయంలో, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, బేగంపేట్ పరిధిలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రహదారి భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా అతివేగంగా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే నష్టాలు వివరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్‌ల వినియోగం, లేన్ క్రమశిక్షణ పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా అనుసరించడం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ట్రాఫిక్ నిబంధనలు , రహదారి భద్రతపై చురుకుగా చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి పాల్గొన్న వారి నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ పీఎస్ బేగంపేట్ జి. జానకి రాములు, మేనేజర్ రామకృష్ణ, సంస్థ సిబ్బంది, బేగంపేట్ టాటా మోటార్స్ మేనేజర్ ఎం.డి. సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# హరిజన చెర్రి ప్రభుత్వ పాఠశాల భూమి ఆక్రమణ



**టేకులపల్లి, జూన్ 16 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాల భూమి ఆక్రమణకు గురవుతుండంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టేకులపల్లి మండలంలోని రాంపురం పంచాయతీ హరిజన చెర్రి ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల భూమిని కొందరు తమదేనని క్రమంగా ఆక్రమించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. రాంపురం పంచాయతీ హరిజన చెర్రి ప్రాథమిక పాఠశాల దశాబ్దాలుగా విద్యా సేవలు అందిస్తూ వస్తోందని, కానీ కొందరు భూమి ప్రహారీ కూల్చివేసి కొద్దికొద్దిగా భూమిని ఆక్రమించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం భూమిని ఆక్రమించి దున్నేశారని, అడ్డుచెప్తే పాఠశాల భూమి కుడా తమదేనని అంటున్నారని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ జగన్ మంగళవారం స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. పాఠశాల పక్కన ఉన్న భూమి యజమానులను పిలిపించి ఆదివారం గ్రామస్తులు, భూ యాజమానులను పూర్తి స్థాయి విచారణ నిర్వహిస్తామని తెలిపారు. రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకుని ఎప్పటి నుండో ఉన్న పాఠశాల భూమిని రక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాంపురం పంచాయతీ సర్పంచ్ శివకృష్ణ, మాజీ ఎంపిటిసి భూక్య సరోజినీ, పాఠశాల హెచ్ఎం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# జీవితంలో ఒక్కసారైనా దర్శించాల్సిన పుణ్యక్షేత్రం- 84 వేల మంది ఋషులు తపస్సు చేసిన దేవభూమి ఇదే!

హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా దర్శించాలని ఎదురు చూసే పుణ్యక్షేత్రం నైమిశారణ్యం. ఎనభై నాలుగు వేలమంది ఋషులు తపస్సు చేసిన తపోభూమిగా, ముక్కోటి దేవతలు కొలువుదీరిన దేవభూమిగా నైమిశారణ్యం ప్రసిద్ధి చెందింది. అందమైన ప్రకృతి సౌందర్యాలు మధ్య, ప్రశాంతమైన వాతావరణంలో, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండే ఆలయ సముదాయాలతో అలరారే పుణ్యక్షేత్రం నైమిశారణ్యం క్షేత్రం విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

పురాణాల పుట్టినిల్లు!హిందూ సంప్రదాయం ప్రకారం ఏ వ్రతం చేసినా, ఏ పూజ చేసినా ఆ వ్రతానికి ఒక కథ ఉంటుంది. ప్రతి కథలోనూ 'పూర్వం నైమిశారణ్యంలో సూత మహాముని శౌనకాది ఋషులకు' అంటూ కథ ప్రారంభం కావడం మనకు తెలిసిందే! ప్రత్యేకించి సత్యనారాయణ స్వామి వ్రత కథ, వినాయక చవితి వ్రత కథ వంటి వాటిల్లో ఈ ప్రస్తావన మనందరికీ సుపరిచితమే! అలాగే వ్యాసమహర్షి అష్టాదశ పురాణాలు ఇక్కడే రచించారని ఈ క్షేత్ర స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అంతేకాదు శ్రీ మద్ భాగవతం, పద్మ పురాణం, వాయు పురాణం, మార్కండేయ పురాణం వంటి అనేక పురాణాలు తొలిసారిగా ఋషులకు వివరించిన దివ్య ప్రదేశమే నైమిశారణ్యం. అందుకే ఈ క్షేత్రాన్ని పురాణాల పుట్టినిల్లుగా పిలుస్తారు.నైమిశారణ్యం ఎక్కడుంది?

నైమిశారణ్యం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సీతాపూర్ జిల్లాలో గోమతి నదీతీరంలో వెలసి ఉంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు స్వయంవ్యక్తమైన 8 తపోవనాల్లో నైమిశారణ్యం కూడా ఒకటి. భగవంతుడు తనంత తానే స్వయంగా ప్రకటితమైన ప్రదేశాలు దివ్యాలయాలుగా విరాజిల్లుతున్నాయి. అవే శ్రీరంగం, తిరుమల, ముక్తినాథ్, శ్రీముష్ణం, తోటాద్రి, పుష్కరం, బద్రీనాథ్, నైమిశారణ్యం. ప్రతి హిందువు తన జీవితకాలంలో ఈ 8 క్షేత్రాలు దర్శించాలని తపిస్తారు. ఇంతటి విశిష్టత కలిగిన నైమిశారణ్యం క్షేత్ర పురాణం గురించి తెలుసుకుందాం.క్షేత్ర పురాణం





ద్వాపర యుగం అంతమై కలియుగ ఆరంభమైన సమయంలో తాము తపస్సు చేసుకోవడానికి ఓ పుణ్య ప్రదేశాన్ని చూపించమని మహర్షులు, ఋషులందరూ కలిసి బ్రహ్మదేవుని ప్రార్థించారంట! అప్పుడు బ్రహ్మ ఓ పెద్ద చక్రాన్ని సృష్టించి, మహర్షులను దానివెంట వెళ్లమని, ఎక్కడైతే ఆ చక్రం ఆగి విరుగుతోందో ఆ ప్రదేశమే తపోభూమి అని, యజ్ఞార్హత కలిగిన ప్రదేశమని సూచించాడంట! చక్రాన్ని అనుసరించిన మునులు

బ్రహ్మదేవుని ఆదేశం మేరకు మునులంతా చక్రాన్ని అనుసరించి వెళ్తే ఆ చక్రానికి ఉండే అంచు అంటే 'నేమి' ఈ అరణ్య ప్రాంతంలో పడిందట! అలా 'నేమి' పడిన అరణ్య ప్రాంతం కాబట్టి ఈ తపోవనానికి నైమిశారణ్యం అనే పేరు వచ్చింది. ఆ విధంగా నైమిశారణ్యం భగవంతుని స్వయంవ్యక్త క్షేత్రాల్లో ఒకటిగా నిలిచింది.పురాణాలు బోధించిన పుణ్యభూమి

ఈ నైమిశారణ్యంలోనే వ్యాస మహర్షి చతుర్వేదాలను, అష్టాదశ పురాణాలను తన శిష్యులకు బోధించాడంట! అలాగే సూత మహాముని, శౌనకాది మునులకు అష్టాదశ పురాణాలు ఇక్కడే వినిపించాడట! వైశంపాయనుడు కూడా ఇక్కడే భాగవత పారాయణ చేసాడంట! అలాగే సూత ముని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత విధానాన్ని, వ్రతకథను తొలిసారిగా నైమిశారణ్యంలోనే వివరించాడంట! అలాగే శ్రీరాముడు నైమిశారణ్యంలోనే అశ్వమేధ యాగాన్ని చేసి, సీతాదేవి పేరిట ఓ గ్రామాన్ని దానం చేసినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. ఆ గ్రామాన్నే ఇప్పుడు సీతాపూర్ గా పిలుస్తున్నారు. నడిచే దైవంగా ఖ్యాతి చెందిన శ్రీ ఆది శంకరాచార్యుల వారు కూడా తమ దిగ్విజయ యాత్రలో భాగంగా నైమిశారణ్యాన్ని సందర్శించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.నైమిశారణ్యంలో దర్శించాలి

్సన ఆలయాలుఅనేక ఆలయాలకు నెలవుగా చూద్దాం.చక్రతీర్థంబ్రహ్మదేవుడు విసిరిన చక్రం పడిన పవిత్ర ప్రదేశమే చక్రతీర్థం. ఈ పవిత్ర తీర్థంలో స్నానమాచరిస్తే శారీరక మానసిక రుగ్మతలు నయమవుతాయని విశ్వాసం. ఈ చక్రతీర్థం చుట్టూ వినాయకుడు, సీతారామలక్ష్మణులు ఆలయాలతో పాటు ప్రధానంగా భూతేశ్వర్ మహాదేవ్ మందిరాన్ని కూడా భక్తులు తప్పకుండా దర్శించుకోవాలి. పరమేశ్వరుడు ఇక్కడ స్వయంభువుగా, నైమిశారణ్య రక్షకుడిగా వెలిశాడని అంటారు. సీతాదేవి పూజించిన ఈ స్వామికి అభిషేకం చేస్తే ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించిన ఫలం కలుగుతుందని శాస్త్ర వచనం.లలితాదేవి ముఖ్య

గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో

# పౌర్ణమికి ముందు కుబేర పూజ- ఇలా చేస్తే అష్టైశ్వర్యాలు మీ సొంతం!

ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య ఐశ్వర్య భాగ్యాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. మరి భాగ్యాలను ప్రసాదించే కుబేరుని ఎప్పుడు పూజించాలి? ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో ఈ కథనంతో తెలుసుకుందాం.

**ఎవరీ కుబేరుడు?**

సహజంగా కుబేరుని పేరు వినగానే వేంకటేశ్వర స్వామికి అప్పిచ్చిన వాడిగా మాత్రమే గుర్తొస్తుంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుని స్వరూపం, లక్ష్మీదేవికి పతి అయిన వేంకటేశ్వర స్వామి అంతటివానికే అప్పిచ్చాడంటే కుబేరుడు మహా ధనవంతుడని తెలుస్తోంది. మన నిత్యజీవితంలో డబ్బున్న మారాజుల్ని కుబేరులతో పోలుస్తాం. సిరి సంపదలకు, నవ నిధులకు అధిపతి అయిన కుబేరుడు ఉత్తర దిక్పాలకుడు. అథర్వణ వేదం ప్రకారం ఈయన గుహ్యాధిపుడు. కుబేరుడు అంటే 'కు' అంటే అవలక్షణాలున్న, 'బేరం' అంటే శరీరము కలవాడు అని అర్థం.

పురాణాల ప్రకారం కుబేరుని స్వరూపం

కుబేరుడు పేరుకి తగ్గట్టుగానే పొట్టిగా, పెద్ద పొట్టతో, మూడు కాళ్లు, ఒకే కన్ను, ఎనిమిది పళ్ళతో ఉంటాడని, ముఖము ఎడమ వైపుకి వాలినట్టు ఉంటుందనీ మన పురాణాలలో వివరించి ఉంది. శివ పురాణం, మత్స్య, స్కంద పురాణాల ప్రకారం, కుబేరుని శరీరం వినాయకుని పోలి ఉంటుందని తెలుస్తోంది.

**కుబేరుని జననం**


కైలాసం వద్ద ఉండే అలకానగరం కుబేరుని నివాస స్థలం. భరద్వాజ మహర్షి తన కుమార్తె అయిన దేవవర్ణిని విశ్రవునికిచ్చి వివాహం జరిపించారు. వీరిరువురికి జన్మించిన వాడే . విశ్రవుని కుమారుడు కాబట్టి ఇతనికి వైశ్రవణుడని పేరు. ఈ వైశ్రవణుడే కుబేరుడు.

**సకలజన పూజనీయుడు**

హిందువులే కాక, బౌద్ధ, జైన మతాల వారు కూడా అధికంగా పూజించే దైవం కుబేరుడు. బౌద్ధులు ఈయనని వైశ్రవణుడు లేదా జంభాలుడు అని పిలుస్తారు. ఈ విశ్వంలో అనేక సంపదలున్నాయి. అయితే ఆ సంపద ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నప్పటికీ దానికి అధిపతి మాత్రం కుబేరుడే !

**నవనిధులు**

మన పురాణాల ప్రకారం నవనిధులనే గొప్ప సంపదలున్నాయి. అవే పద్మనిధి, మహాపద్మ నిధి, శంఖనిధి, మకరనిధి, కచ్ఛపనిధి, ముకుందనిధి, కుందనిధి, నీలనిధి, వర్చసనిధి అనే వాటిని 'నవ నిధులు' అంటారు. ఈ



నవనిధులు కుబేరుని అధీనంలో వుంటాయి. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి అర్చావతారమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కూడా తన వివాహానికి అవసరమైన ధనాన్ని కుబేరుని నుంచే అప్పుగా తీసుకున్నాడు. అలాంటి కుబేరుడి అనుగ్రహం లభిస్తే అంతకన్నా అదృష్టం ఏముంటుంది? ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించుకునే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య భాగ్యాలు కలుగుతాయని విశ్వాసం. మరి కుబేరుని ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో తెలుసుకుందాం.

**కుబేరుని పూజా విధి**

శుక్రవారం పౌర్ణమి కలిసి వచ్చిన రోజు కానీ, శుక్రవారం దశమి తిథి రోజుకాని, లేదా పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజు కానీ కుబేర పూజ చేయడం శ్రేష్టం. ముఖ్యంగా అధికమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం కుబేర పూజ చేయడం అన్ని విధాలా శ్రేష్టమని పండితులు చెబుతున్నారు. మే 29, అధికమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం ఈ పూజ చేయడం శుభకరం. ఈ రోజు సూర్యోదయంతో తలారా స్నానం చేసి పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని ఇల్లంతా సువాసన భరితమైన ధూపాన్ని వేయాలి. ప్రశాంతమైన మనసుతో పూజ ప్రారంభించాలి. రాహుకాలం, యమగండం లేని సమయంలో పూజ ప్రారంభించాలి. కుబేరుని అనుగ్రహం కోసం చేసే ఈ పూజ వీలైనంత వరకు శుక్రవారం సంధ్యా సమయంలో చేయడం అధిక ఫలాన్ని ఇస్తుందని శాస్త్రం చెబుతోంది.

**పూజకు ఇలా సిద్ధమవుదాం**

పూజామందిరంలో తూర్పు దిశలో పద్మాసనంలో కూర్చోవాలి. ముందుగా చెక్కతో చేసిన పీటపై పసుపు లేదా ఎర్రటి వస్త్రాన్ని పరచాలి. పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, చందనం, అరటి ఆకు, మామిడాకులు, తమలపాకులు, ఫల పుష్పాలు, సాంబ్రాణి, కర్పూరం, నవధాన్యాలు, అరటి పండ్లు ముందుగా సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి.

**కలశపూజ**

ఒక రాగి చెంబులో కానీ, వెండి చెంబులో కానీ శుద్ధ జలాన్ని నింపి, అందులో కొంచెం పసుపు, కుంకుమ, అక్షింతలు, రూపాయి నాణెం వేసి కలశాన్ని సిద్ధం చేసుకోవాలి. ముందుగా సిద్ధం చేసుకున్న పీటపై గణపతిని, కులదైవాన్ని, కుబేరుని యంత్రం, ధన్వంతరీ భగవానులను చిత్రపటాలను ప్రతిష్టించుకోవాలి. కలశం ఎదురుగా నెయ్యితో దీపాలు వెలిగించాలి. ముందుగా భూమి పూజ, కలశ పూజ శాస్త్రోక్తంగా చేయాలి.

**గణపతి పూజ**

ముందుగా విఘ్నాలు తొలగించమని ప్రార్థిస్తూ గణాధిపతిని పూజించాలి. పసుపు గణపతిని తయారు చేసి గణేశుని షోడశ నామాలతో పూజించాలి. అనంతరం వినాయకుని పంచామృతాలతో అభిషేకించాలి. ఓం గం గణపతయే నమ: అని ఐదు సార్లు జపించాలి. ఒక తమలపాకులో చిన్న బెల్లం ముక్కను ఉంచి గణనాథునికి నివేదించి నమస్కరించుకోవాలి.


**ఇంట్లోని నిధి పూజ**

గణపతి పూజ పూర్తయ్యాక మన ఇంట్లో ఉన్న బంగారు లేదా వెండి ఆభరణాలను పవిత్ర జలాలతో శుభ్రంగా కడిగి పూజలో ఉంచాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలుంటే వాటిని కూడా శుభ్రం చేసి పూజలో ఉంచాలి. బంగారు వెండి ఆభరణాలను పసుపు, అక్షింతలతో పూజించాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలను కుంకుమ, సింధూరం, అక్షింతలతో పూజించాలి.

కుబేరుని యంత్రం పూజ

# ఇన్‌స్టాగ్రామ్ యూజర్లకు గుడ్‌న్యూస్- గ్రిడ్ రీఆర్డర్ ఫీచర్ వచ్చేసింది

ఇన్‌స్టాగ్రామ్ యూజర్లు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఫీచర్ ఎట్టకేలకూ వచ్చేసింది. దీంతో ఇప్పుడు ప్రొఫైల్ గ్రిడ్‌లో పోస్ట్‌లను డిలీట్ చేసి మళ్లీ అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేకుండానే రీఅరేంజ్ చేసుకోవచ్చు. ఈ అప్‌డేట్‌తో, ఏళ్లుగా క్రియేటర్లతో పాటు సాధారణ యూజర్లను ఇబ్బంది పెట్టిన క్రోనోలాజికల్ డిస్‌ప్లే విధానానికి ఇన్‌స్టాగ్రామ్ స్వస్తి పలికింది. ఈ గ్రిడ్ రీఆర్డర్ అప్‌డేట్‌ను ఇన్‌స్టాగ్రామ్ తన అధికారిక క్రియేటర్ అకౌంట్‌లో ప్రకటించింది. ఈ ఫీచర్ "మీ బెస్ట్ పోస్ట్‌లను హైలైట్ చేయాలన్నా, ప్రొఫైల్‌ను మీ స్టైల్‌లో సెట్ చేసుకోవాలన్నా సరిగ్గా సరిపోతుంది" అని పేర్కొంది.ఈ ఫీచర్ ఎలా ఉపయోగపడుతుంది రీఆర్డర్ గ్రిడ్ ఫీచర్?తో యూజర్లు తమ ప్రొఫైల్‌ను మరింత ఫ్లెక్సిబుల్‌గా మలచుకోవచ్చు. గ్రిడ్‌ని అందంగా కలర్-కోడెడ్‌గా పెట్టుకోవాలన్నా, ఇంపార్టెంట్ పోస్ట్‌లను పైకి తేవాలన్నా, లేదా స్టోరీ చెప్పేలా పోస్ట్‌లను ఆర్డర్‌లో పెట్టుకోవాలన్నా ఈ ఫీచర్ చాలా ఉపయోగపడుతుంది.ఇంతకుముందు ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌లో పోస్ట్‌లు రివర్స్



క్రోనోలాజికల్ ఆర్డర్‌లోనే కనిపించేవి. అంటే ఎప్పుడూ లేటెస్ట్ కంటెంట్ ముందు వచ్చేది. ఇప్పుడు కొత్తగా వచ్చిన '=ఫీచర్ ఆ రూల్‌ను తీసేసింది. దీంతో యూజర్లు తమ ప్రొఫైల్ గ్రిడ్‌లో ఏ పోస్ట్‌నైనా, ఎప్పుడు పబ్లిష్ చేసినా సరే, ఎక్కడ కావాలంటే అక్కడ ఫీచర్ రోల్‌అవుట్ కావడానికి ముందు, దాదాపు ఏడాది క్రితమే ఇన్‌స్టాగ్రామ్ హెడ్ ఆడమ్ మొస్సేరి ఈ ఫంక్షనాలిటీ గురించి హింట్ ఇచ్చారు. అంతకంటే ముందు 2022లోనే రీసెర్చర్ అలెస్సాండ్రో పలూజి ఇన్‌స్టాగ్రామ్ కోడ్‌లో 'జుఐఠ +తీఱఽ' అనే హిడెన్ ఫీచర్ ఉందని బయటపెట్టారు. అంటే ఇన్‌స్టాగ్రామ్ ఏళ్లుగా దీనిపై పనిచేస్తోందని అర్థమవుతోంది.

# వర్షాకాలంలో అనారోగ్యం ముప్పు - "ఆకుకూరలు, బజ్జీలు, పకోడీలతో కాస్త జాగ్రత్త"



వర్షాకాలం వచ్చిందంటే చాలు, జీర్ణక్రియ కొంచెం మందగిస్తుంది. జలుబు, దగ్గు, జ్వరాలు మన మీద దాడి చేస్తుంటాయి. ఈ క్రమంలో ఇలాంటి అనారోగ్య సమస్యల బారినపడకూడదంటే- రోగనిరోధక శక్తిని పెంచే, తేలిగ్గా జీర్ణమయ్యే పదార్థాలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఆహారమే ఔషధమని గుర్తించి కొన్ని నియమాలు పాటించాలంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ఆరోగ్య రక్ష : పసుపు, దాల్చిన చెక్క, మిరియాలు, వెల్లుల్లి, జీలకర్ర, అల్లం వంటి పదార్థాల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు జలుబు, దగ్గుల నుంచి రక్షణ కల్పిస్తాయంటున్నారు నిపుణులు. జలుబు, వికారం, ఆర్థరైటిస్, మైగ్రేన్లు, రక్తపోటు వంటి అనేక వ్యాధుల చికిత్సకు అల్లంను వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారని చీఫ్ఱశీఖుశ్రీ ాఱఅసిరి ధాన్యాలు : జొన్నరొట్టె, కొర్ర అన్నం, రాగి సంగటి ఇలాంటివి రక్తంలో గ్లూకోజ్ లెవల్స్?ను సమతౌల్యం చేయడంలో సాయపడతాయి. అందుకే, ఈ చిరుధాన్యాలను ఆరోగ్యసిరి అనడంలో అతిశయం లేదు.

వేడివేడిగా : వర్షాకాలంలో మనం తీసుకునే ఆహార పదార్థాలు, పానీయాలు వేడివేడిగా ఉండాలి. అవి శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయం టున్నారు నిపుణులు. గొంతు, జలుబు సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయని చెబుతున్నారు. అంతేకాదు, జీర్ణక్రియ మెరుగుపడుతుందట.న్యూస్ పేపర్లో ప్యాక్‌చేసిన ఫుడ్స్? తింటున్నారా - ఎలాంటి సమస్యలు వస్తాయో తెలుసా?ప్రొటీన్లు : శనగ, పెసర, కందిపప్పు తినడం వల్ల శరీరానికి అవసరమైన ప్రొటీన్లు అందుతాయంటున్నారు నిపుణులు. తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందట. పండ్లు : యాపిల్, బొప్పాయి, అరటి, దానిమ్మ, జామ తదితర పండ్లు తినడం వల్ల సి విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి బలం చేకూరి, అలసట తగ్గుతుందట. యాపిల్ శక్తిని సరఫరా చేయడమే కాకుండా శరీరంలో పెరుగుదల, ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక పనితీరు మొదలైన అనేక ముఖ్యమైన ప్రక్రియలలో కూడా పాల్గొంటాయని చీఫ్ఱశీఖుశ్రీ

ఘాటైన రసం : గ్లాసున్నర నీళ్లలో కొన్ని టొమాటో ముక్కలు, తగినంత అల్లం తరుగు, మిరియాల పొడి, జీలకర్ర, ఉప్పు, పసుపు వేసి మరిగించి.. తాలింపు వేయాలట. చివర్లో కొత్తిమీర జోడించాలి. ఇలా చేస్తే ఘాటైన రసం తయారైపోతుంది. ఇది జలుబు, దగ్గుల నుంచి ఉపశమనం కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు.వీటికి చెక్ పెట్టేయండి : పకోడీలు, బజ్జీలు లాంటివి ఈ సీజన్?లో తర్వగా జీర్ణం కావని నిపుణులు చెబుతున్నారు. వీటి వల్ల అజీర్తి, కడుపుబ్బరం వంటి సమస్యలు వస్తాయని అంటున్నారు. కూరలు అవసరమైనంతే వండుకోవడం మంచిదట. ఎక్కువ మోతాదులో వండి, ఫ్రిజ్?లో నిల్వ చేసి తొనొద్దు. ఆకుకూరలు ఆరోగ్యానికి మంచివే కానీ, వాటికి పురుగు చేరుతుంది కాబట్టి, దూరంగా ఉంటేనే మేలు.వీటితో జాగ్రత్త : అనాస, బొప్పాయి తదితర పండ్లను ముక్కలుగా కోసి అమ్ముతుంటారు. వాటి మీద ఈగలు వాలతాయి. అలాగే, వాతావరణంలో తేమ వల్ల బ్యాక్టీరియా చేరుతుందని నిపుణులు చెబుతున్నారు. దుమ్ము, ధూళితో అవి కలుషితమౌతాయట. అవి తింటే.. జలుబు, జ్వరాలు రావొచ్చు. అలాగే, చల్లటి పానీయాలతో దగ్గు, జలుబు వంటి ఇబ్బందులు వస్తాయి. కాబట్టి, వీటికి దూరంగా ఉండటం మంచిది.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిదొొంచెం మందగిస్తుంది. జలుబు, దగ్గు, జ్వరాలు మన మీద దాడి చేస్తుంటాయి. ఈ క్రమంలో ఇలాంటి అనారోగ్య సమస్యల బారినపడకూడదంటే- రోగనిరోధక శక్తిని పెంచే, తేలిగ్గా జీర్ణమయ్యే పదార్థాలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఆహారమే ఔషధమని గుర్తించి కొన్ని నియమాలు పాటించాలంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ఆరోగ్య రక్ష : పసుపు, దాల్చిన చెక్క, మిరియాలు, వెల్లుల్లి, జీలకర్ర, అల్లం వంటి పదార్థాల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు జలుబు, దగ్గుల నుంచి రక్షణ కల్పిస్తాయంటున్నారు నిపుణులు. జలుబు, వికారం, ఆర్థరైటిస్, మైగ్రేన్లు, రక్తపోటు వంటి అనేక వ్యాధుల చికిత్సకు అల్లంను వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారని చీఫ్ఱశీఖుశ్రీ ాఱఅసిరి ధాన్యాలు : జొన్నరొట్టె, కొర్ర అన్నం, రాగి సంగటి ఇలాంటివి రక్తంలో గ్లూకోజ్ లెవల్స్?ను సమతౌల్యం చేయడంలో సాయపడతాయి. అందుకే, ఈ చిరుధాన్యాలను ఆరోగ్యసిరి అనడంలో అతిశయం లేదు.

వేడివేడిగా : వర్షాకాలంలో మనం తీసుకునే ఆహార పదార్థాలు, పానీయాలు వేడివేడిగా ఉండాలి. అవి శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయం టున్నారు నిపుణులు. గొంతు, జలుబు సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయని చెబుతున్నారు. అంతేకాదు, జీర్ణక్రియ మెరుగుపడుతుందట.న్యూస్ పేపర్లో ప్యాక్‌చేసిన ఫుడ్స్? తింటున్నారా - ఎలాంటి సమస్యలు వస్తాయో తెలుసా?ప్రొటీన్లు : శనగ, పెసర, కందిపప్పు తినడం వల్ల శరీరానికి అవసరమైన ప్రొటీన్లు అందుతాయంటున్నారు నిపుణులు. తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందట. పండ్లు : యాపిల్, బొప్పాయి, అరటి, దానిమ్మ, జామ తదితర పండ్లు తినడం వల్ల సి విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి బలం చేకూరి, అలసట తగ్గుతుందట. యాపిల్ శక్తిని సరఫరా చేయడమే కాకుండా శరీరంలో పెరుగుదల, ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక పనితీరు మొదలైన అనేక ముఖ్యమైన ప్రక్రియలలో కూడా పాల్గొంటాయని చీఫ్ఱశీఖుశ్రీ

ఘాటైన రసం : గ్లాసున్నర నీళ్లలో కొన్ని టొమాటో మువండుకోవడం మంచిదట. ఎక్కువ మోతాదులో వండి, ఫ్రిజ్?లో నిల్వ చేసి ఆరోకలుషితమౌతాయట. అవి తింటే.. జలుబు, జ్వరాలు రావొచ్చు. అలాగే, చల్లటి పానీయాలతో దగ్గు, జలుబు వంటి ఇబ్బందులు వస్తాయి. కాబట్టి, వీటికి దూరంగా ఉండటం మంచిది.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# తాగునీటి సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: కొలుకుల జగన్

**- జగద్గిరిగుట్ట నీటి సమస్య పరిష్కారానికి బీఆర్ఎస్ ధర్నా**







**కుత్బుల్లాపూర్ :** జగద్గిరిగుట్ట ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జలమండలి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగద్గిరిగుట్ట మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జగద్గిరిగుట్ట ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేదని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు గోదావరి, కృష్ణా జలాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజ కవర్గంలో పలు రిజర్వాయర్లు నిర్మించి ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అయితే గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల జగద్గిరిగుట్ట ప్రాంతంలో మళ్లీ నీటి సమస్య తీవ్రరూపం దాల్చి ందని ఆరోపించారు. నీటి నిల్వ కోసం రిజర్వాయర్లు ఉన్నప్పటికీ ప్రజలకు సక్రమంగా నీటిని సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు జలమండలి కార్యాలయం ఎదుట నిరసనలు చేపట్టి, అధికారులకు వినతిపత్రాలు అందజేసినా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని, లేకపోతే స్థానిక మహిళలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, మల్లేష్ గౌడ్, వేణు యాదవ్, పాపయ్య గౌడ్, దాసు, విట్టల్ ముదిరాజ్, నరసయ్య, వెంకటేష్, తోక యాదగిరి, సతీష్, మహేందర్, ఖలీల్, త్రివేణి మధు, మనోజ్, అంజయ్య, ప్రభా కర్, నర్సింహారెడ్డి, ఖయ్యూం, సంతోష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన నాయకుడు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**- శాలువాతో సత్కరించిన కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ :** నియోజకవర్గంలోని బహదూర్‌పల్లి యువజన నాయకుడు మైసిగారి సతీష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి సతీష్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొని సతీష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీసీ రోడ్ల పనులను పరిశీలించిన కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ :** గాజులరామారం సర్కిల్‌లో ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీలో రూ.55 లక్షల వ్యయంతో మంజూరైన ఎనిమిది అంతర్గత సీసీ రోడ్ల పనులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ శాసనసభ్యుడు కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో పర్యటిస్తూ అభివృద్ధి పనుల పురోగతిని స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసిన కూన శ్రీశైలం గౌడ్‌కు స్థానిక కాలనీవాసులు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరీష్, రాకేష్, మధు, అశ్వత్, అనురాధ, సల్మాన్, నాగరాజు, రఫీ, ఇలియాస్, దశరథ్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ సమస్యలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష

**- అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు**





**కూకట్‌పల్లి :** కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహి ంచా రు. మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో కలిసి హరిజన బస్తీలోని జీహెచ్‌ఎంసీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రజా సమస్యలను తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. దీనదయాళ్ నగర్ బ్రిడ్జి ఎత్తు పెంపు పనులపై సమీక్ష నిర్వహించగా, ప్రస్తుతం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని, వచ్చే నెలలో పనులు ప్రారం భిస్తామని ఎస్‌ఎండీపీ ప్రాజెక్టు అధికారి రాజ్యలక్ష్మి తెలిపారు.

అనంతరం ఆర్‌యూబీ (రోడ్ అండర్ బ్రిడ్జి) నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, పనులు మందకొడిగా సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

శివనగర్‌లో ఆర్‌యూబీ నిర్మాణం కారణంగా ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు.

సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని, ఫతేనగర్ డివిజన్‌ను విభజించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ పథకాలు పొందేందుకు, మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లేందుకు ప్రజలు అదనపు ఖర్చు, సమయాన్ని వెచ్చించాల్సి వస్తోందని అన్నారు.

ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల నిర్వహణ, చెత్త సేకరణలో నిర్లక్ష్యం, ప్రధాన స్మశానవాటిక అభివృద్ధి, తాగునీటి సరఫరా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, అవసరమైన నిధుల కోసం అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం సహించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బేగంపేట్ మాజీ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, కొత్తటి రాములు, కంచి బిక్షపతి, సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బీఎల్‌ఏలకు శిక్షణ






**కూకట్‌పల్లి :** కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బండి రమేష్ ఆధ్వర్యంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని ఎన్కేఎన్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీఎల్‌ఏలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సతీష్ సావంత్, వజ్రేష్ యాదవ్, మన్నే సతీష్, పొన్నాడ సుబ్ర హ్మణ్య ప్రసాద్, సత్యం శ్రీరంగం, తూము వేణు, పటోళ్ళ నాగిరెడ్డి, పుష్పా రెడ్డి తదితరులు హాజరై బీఎల్‌ఏలకు కీలక సూ చనలు చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం, అక్రమాలకు అవకాశం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించడం, ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రజలకు అవగాహన కల్పించడం బీఎల్‌ఏల ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్న ఆయన, రాహుల్ గాంధీ, అనుముల రేవంత్ రెడ్డి, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరం ద్వారా బీఎల్‌ఏలు మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. రాబోయే కార్పొరేషన్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి బీఎల్‌ఏలు కీలకంగా పనిచేయాలని, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## వాటర్ బోర్డు ఎండీకి కొలన్ హన్మంత్ రెడ్డి వినతి






**హైదరాబాద్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ) మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ప్రగతి నగర్ (సీఎంసీ-276 డివిజన్), జగద్గిరిగుట్టలోని రాజీవ్ గృహకల్ప (రాజీవ్ హిల్స్), గాజులరామారం డివిజన్ పరిధిలోని ఏరో నగర్, మల్లంపేట్‌లోని కెవిఆర్ వ్యాలీ ప్రాంతాల్లో తీవ్ర నీటి కొరత నెలకొన్న విషయాన్ని ఆయన ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆయా ప్రాంతాల్లో తాగునీరు, గృహ అవసరాలకు సరిపడా నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. క్రమరహిత నీటి పంపిణీ, పైప్‌లైన్ లీకేజీలు, అనధికారిక నీటి ట్యాంకర్ల నిర్వహణ వంటి సమస్యలు ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. రాజీవ్ గృహకల్పలో పెరిగిన జనాభాకు అనుగుణంగా నీటి సరఫరాను పెంచడంతో పాటు ఐదు బోర్‌వెల్‌లను ఏర్పాటు చేయాలని, అర్హులైన కుటుంబాలకు వ్యక్తిగత నీటి కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. చాలా కాలంగా ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నందున సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన వాటర్ బోర్డు ఎండీ సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, త్వరలోనే తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, కాంగ్రెస్ నాయకులు ఆలేటి శ్రీనివాసరావు, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మురళీకృష్ణ, నారాయణరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సురేంద్ర కుమార్, ఆదిరెడ్డి, దాసరి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ సీజన్‌లోనూ వ్యాప్తి చెందుతున్న డెంగ్యూ.. ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త..



వర్షాకాలంలోనే ఎక్కువగా కనిపించే డెంగ్యూ ఇప్పుడు వేసవికాలంలోనూ నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా డెంగ్యూ అంటే వర్షాలు, నిల్వ నీరు గుర్తుకు వస్తాయి. అయితే మారుతున్న వాతావరణ పరిస్థితులు, తీవ్ర ఉష్ణోగ్రతలు, ఆకస్మిక వర్షాలు, పెరుగుతున్న తేమ కారణంగా డెంగ్యూ వ్యాప్తి కాలం విస్తరిస్తోందని నిపుణులు హెచ్చరి స్తున్నారు. దీంతో వేసవిలో వచ్చే జ్వరం, శరీర నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇటీవలి సంవత్సరాల్లో వాతావరణ మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఎండలు తీవ్రరూపం దాల్చిన తర్వాత అకస్మాత్తుగా వర్షాలు కురవడం, ఆ తర్వాత తేమ పెరగడం వంటి పరిస్థితులు దోమల పెరుగుదలకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో చిన్నచిన్న నీటి నిల్వలు డెంగ్యూ వ్యాప్తికి కారణమవుతున్నాయి. ఫలితంగా గతంలో తక్కువ ప్రమాద ప్రాంతాలుగా భావించిన ప్రాంతాల్లో కూడా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి.

ప్లేట్‌లెట్లు మాత్రమే కాదు..డెంగ్యూ నిర్ధారణ అయినప్పుడు చాలా మంది ముందుగా ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గడంపైనే దృష్టి పెడతారు. అయితే వ్యాధి తీవ్రతను నిర్ణయించేది కేవలం ప్లేట్‌లెట్ల స్థాయే కాదు. రక్తనాళాల నుంచి ద్రవం లీక్ అవడం, అంతర్గత రక్తస్రావం, అవయవాల పనితీరు దెబ్బతినడం వంటి సమస్యలను తీవ్రమైన డెంగ్యూకు సంకేతాలుగా పరిగణిస్తారు. డెంగ్యూ ప్రమాదకరంగా మారే ముందు కొన్ని హెచ్చరిక సంకేతాలు కనిపిస్తాయి. ముఖ్యంగా జ్వరం తగ్గుతున్న సమయంలో ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్ర దించాలి. తీవ్రమైన కడుపు నొప్పి అలాంటి ముఖ్యమైన సంకేతాల్లో ఒకటి. సాధారణ అసౌకర్యం డెంగ్యూలో కనిపించి నప్పటికీ, నిరంతరంగా పెరుగుతున్న కడుపు నొప్పి లేదా నీరు, ఆహారం తీసుకోలేని తలెత్తుతాయి.

## విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారి అవతార కథ...



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 16,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,ఎన్టీఆర్ జిల్లా(గతంలో ఉమ్మడి కృష్ణాజిల్లా) విజయవాడలోని కనకదుర్గ అమ్మవారి అవతార కథ చాలా ప్రసిద్ధి చెందింది.పురాణాల ప్రకారం ఇంద్రకీలుడు (కీలుడు) అనే యక్షుడు పరమశక్తి అమ్మవారిని గురించి ఘోర తపస్సు చేశాడు. అమ్మవారు ప్రత్యక్షమై వరం కోరమని అడగగా, "అమ్మా! మీరు ఎప్పటికీ నా మీదే నివసిస్తూ భక్తులను కాపాడాలి" అని కోరాడు. అప్పుడు అమ్మవారు అతనిని ఒక పర్వతంగా మారమని ఆశీర్వదించారు. ఆ పర్వతమే నేటి ఇంద్రకీలాద్రి కొండ. ఆ తర్వాత మహిషాసురుడు అనే రాక్షసుడు దేవతలను, ప్రజలను బాధిం చసాగాడు. అప్పుడు ఆదిపరాశక్తి దుర్గాదేవిగా అవతరించి మహిషాసురుడిని సంహరించింది. అనంతరం ఇంద్రకీలాద్రిపై కొలువుదీరి భక్తులను రక్షించేందుకు అక్కడే స్థిరనివాసం ఏర్పరచుకుంది. అందుకే ఆమెను మహిషాసుర మర్దిని కనకదుర్గమ్మ అని పిలుస్తారు. మరో కథనం ప్రకారం, మహాభారత కాలంలో అర్జునుడు ఇంద్రకీలాద్రిపై శివుడిని ఆరాధించి పాశుపతాస్త్రం పొందాడు. ఆ విజయానికి గుర్తుగా ఈ ప్రాంతం విజయవాడ అనే పేరును పొంది ఒదని చెబుతారు. అందుకే విజయవాడ కనకదుర్గమ్మను "బెజవాడ దుర్గమ్మ", "ఇంద్రకీలాద్రి నిలయిని", "మహిషాసుర మర్దిని" అని భక్తులు భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు.


## చెన్నారావుపేట మండలంలో విషాదం

### -పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**చెన్నారావుపేట: 16 జూన్** మద్యం అలవాటు మానలేక, మనస్తాపానికి గురై ఒక వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలంలో చోటుచేసుకుంది.పోలీసులు మరియు తెలిపిన వివరాల ప్రకారం శంకరం తండా గ్రామానికి చెందిన బానోతు స్వామి (30సం) తండ్రి నంద వృత్తిరీత్యా వ్యవసాయ కూలీ.ఇతనికి ఎనిమిదేళ్ల క్రితం సోనీ అనే మహిళతో వివాహం జరగగా, వారికి ఆరేళ్ల కుమార్తె ఉంది. అయితే, స్వామి గత కొంతకాలంగా మద్యానికి తీవ్రంగా బానిసయ్యాడు. భార్య, తండ్రి పలుమార్లు మందలించినప్పటికీ అతను తన అలవాటును మానుకోలేకపోయాడు.?ఈ క్రమంలోనే తీవ్ర మనస్తాపానికి లోనైన స్వామి, ఈ నెల 14వ తేదీ ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి అక్కడ ఉన్న గడ్డి మందు తాగాడు.గమనించిన కుటుంబ సభ్యులు తక్షణమే స్పందించి, మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం స్వామి మృతి చెందాడు.?మృతుడి తండ్రి బానోత్ నంద మంగళవారం ఉదయం అందించిన రాతపూర్వక ఫిర్యాదు మేరకు చెన్నారావుపేట సబ్ ఇన్స్పెక్టర్ జి. రాజేష్ రెడ్డి కేసు నమోదు చేశారు.అనంతరం మృతదేహానికి శవపంచనామా పూర్తి చేయించి, అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ ఘటనపై పోలీసులు తదుపరి దర్యాప్తు జరుపుతున్నారు.

## టీజీ 20.. బ్రాండ్ అంబాసిడర్‌గా విజయ్ దేవరకొండ




**హైదరాబాద్ : జూన్ 16,**
ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న టీజీ 20 లీగ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా విజయ్ దేవరకొండ వ్యవహరించనున్నారు. రేపు హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది. ఈ టోర్నీలో ఎనిమిది జట్లు తలపడనున్నాయి. జూలై 11న ఉప్పల్ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. విజేతకు రూ.కోటి, రన్నరప్‌కు రూ.50 లక్షల ప్రైజ్ మనీ అందనుంది.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి
## "రాజీయే రాజమార్గం" జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్




**ఖమ్మం: జూన్ 16,** :జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకుని కోర్టు కేసుల నుంచి త్వరితగతిన ఉపశమనం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ సూచించారు.
మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస ఆధ్వర్యంలో బ్యాంకర్లు, చిట్‌ఫండ్ మరియు ఇన్సూరెన్స్ సంస్థల ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, రాజీ ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనం ఆదా కావడంతో పాటు కేసులు త్వరగా ముగుస్తాయని తెలిపారు. "రాజీయే రాజమార్గం" అని పేర్కొంటూ, లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసులపై పై కోర్టులకు అప్పీలు చేసుకునే అవసరం ఉండదని వివరించారు.
ప్రస్తుతం ఖమ్మం కోర్టులో 2,733 ఎన్ఐ యాక్ట్ (చెక్ బౌన్స్) కేసులు, 1,118 ఇన్సూరెన్స్ క్లెయిమ్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ కేసులను పరస్పర అంగీకారంతో రాజీ ద్వారా పరిష్కరించేందుకు సంబంధిత సంస్థల ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి బ్యాంకులు, చిట్‌ఫండ్ సంస్థలు, ఇన్సూరెన్స్ కంపెనీలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. రమేష్, బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం. శ్రీనివాస్, వివిధ బ్యాంకులు, చిట్‌ఫండ్ సంస్థలు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గోపి...కేవలం సమాజ సేవకి

### - పువ్వలసరి గోపి కుమార్తే..చిరంజీవి జ్యోష్న పుట్టిన రోజు సందర్భంగా రక్త దానం



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,జూన్ 16** సమాజ సేవలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న వ్యక్తి, సాలూరు కి చెందిన మాజీ కౌన్సిలర్ పువ్వలసరి గోపి రోటరీ క్లబ్ మాజీ ప్రెసిడెంట్,గ్రీన్ వరల్డ్ ముఖ్య సభ్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు.పువ్వలసరి గోపి కుమార్తె జ్యోత్స్న జన్మదినం సందర్భంగా బొబ్బిలి బ్లడ్ సెంటర్ లో తన రక్తం పంచుకొని పుట్టిన కూతురు పుట్టిన రోజు సందర్భంగా చలమల చిన్నమ్మలు అనే మహిళకు రక్తం అందించారు. తమ పిల్లలకు పుట్టిన రోజులకు వీలైతే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలని లక్ష్యం న్యూస్ కు తెలిపారు.పిల్లలకు ఇప్పటి నుండే పిల్లలకి మంచి ఆలోచనలు రావాలని... ఈ కార్యక్రమం చెయ్యడం జరిగింది అని అన్నారు.

# విత్తనాల నుంచి కొనుగోళ్ల దాకా..

- సమగ్ర కార్యాచరణకు అధికారుల ప్రత్యేక కమిటీ
- రైతు వేదికల్లో విత్తనాలు, ఎరువుల పంపిణీ ..
- ఎరువులపైన కేంద్రం పైన ఎప్పటికప్పుడు ఒత్తిడి..
- ఎంపీలతో కలిసి కేంద్రం వద్దకు మంత్రుల టీం
- వ్యవసాయ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ : జూన్ 16,** రైతులకు విత్తనాల సరఫరా నుంచి పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో పాటు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అదేశించారు. పంట వేసినప్పటి నుంచే రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు, దిగుబడి అంచనాలు, ధాన్యం కొనుగోళ్ల వరకు ప్రతి దశలో వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. ఎంసి ఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్య సభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి , వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ధాన్యం కొనుగోళ్లలో ఇప్పటివరకు ఉన్న అనుభవాలు, రైతులు ఇబ్బంది పడకుండా చేపట్టాల్సిన చర్యలపై రైతు కమిషన్, అగ్రికల్చర్ యూనివర్సిటీ, వ్యవసాయ నిపుణులు ఇచ్చిన సలహాలు, సూచనలను సమీక్ష సమావేశంలో చర్చించారు. రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా వచ్చే సీజన్ నుంచే కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ఇప్పుడే ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని అదేశించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో పనిచేసే ఈ కమిటీలో వ్యవసాయ శాఖ డైరెక్టర్, సివిల్ సప్లయిస్ మేనేజింగ్ డైరెక్టర్, ప్లానింగ్ విభాగం కార్యదర్శి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.విత్తనాల పంపిణీ మొదలు పంట వేసినప్పటి నుంచే అన్ని గ్రామాల్లో రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు, పంట ఉత్పత్తుల అంచనాలు, ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు వివిధ దశల్లో చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ కమిటీ ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంతో పాటు ఈ ప్రక్రియకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకుంటుంది.ఏ రైతు ఏ పంట వేశాడు.. ఏ గ్రామంలో ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయనే వివరాలు కచ్చితంగా క్షేత్ర స్థాయి పరిశీలనతో నమోదు చేయాలని చెప్పారు.కనీస మద్దతు ధరలు, కేంద్రం నిర్దేశించిన కోటాలను అనుసరించి రాష్ట్రంలో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

ధాన్యం కొనుగోళ్ల సమయంలో అకాల వర్షాలు, తూకం, రవాణా, నిల్వ, మార్కెటింగ్ వంటి అంశాలపై ముందుగానే కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు.సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తున్న నేపథ్యంలో 7 రకాల సన్న వడ్ల విత్తనాలను అందుబాటులో ఉంచాలని సీఎం ఆదేశించారు. ఈ విత్తనాలను సబ్సిడీపై రైతులకు ఇవ్వాలని చెప్పారు. రైతు వేదికల్లోనే సన్న వడ్ల విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సన్న వడ్లు పండించే రైతుల పూర్తి డేటా సేకరించాలని, ధాన్యం దిగుబడిపై వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. రైతు వేదికలను ఇకపై రైతులకు ఉపయోగపడే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతులు అక్కడే తమ వివరాలు నమోదు చేసుకొని విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రతి రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖతో పాటు రెవెన్యూ, పోలీస్ విభాగాల నుంచి ఒక్కో అధికారి అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాల్లో వీటి నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అదనపు కలెక్టర్లకు అప్పగించాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచుకోవాలని సీఎం సూచించారు. ఏఐ ఆధారిత విధానాలను సమర్థంగా వినియోగించాలని చెప్పారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని విత్తనాల నుంచి కొనుగోళ్ల వరకు మొత్తం వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ప్రారంభించిన ఏఐ పైలెట్ ప్రాజెక్ట్ ఫలితాలు అధ్యయనం చేయాలని, రైతులకు ఉపయోగంగా ఉంటే మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని అన్నారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత, వేగం పెంచేందుకు అన్ని రకాల ఫెర్టిలైజర్లను యాప్ ద్వారా బుక్ చేసే విధానం తీసుకురావాలని సీఎం ఆదేశించారు. యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకున్న యూరియాను రైతు వేదికల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. యూరియా పంపిణీ బాధ్యతను జిల్లా అదనపు కలెక్టర్లకు అప్పగించాలని చెప్పారు. ఖరీఫ్ సీజన్ కు అవసరమైన యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడు కేంద్రానికి లేఖలు రాయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ముఖ్యమంత్రి సూచించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే ఎరువులు అత్యధికంగా తెలంగాణకే కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎరువుల పరిస్థితిపై అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించి, వాస్తవ పరిస్థితిని వివరించాలని సూచించారు. అవసరమైతే మంత్రులు, ఎంపీల బృందం ఢిల్లీ కి వెళ్లి కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని చెప్పారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. వ్యాపారులకు తలోగ్గకుండా ఈ సారి ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిన కారణంగా మొక్క జొన్న కొనుగోళ్లతో వచ్చే నష్టం తగ్గించగలిగామని సీఎం వివరించారు. గతంలో రూ. 13 వేలకు టన్ను అమ్మిన పరిస్థితి ఉందని.. ఈసారి దాదాపు రూ. 21 వేలకు పైగా టెండర్ రేట్ వచ్చిందని చెప్పారు. ఆయిల్‌ఫెడ్‌ను మరింత బలోపేతం చేసి లాభలదిశలో నడిపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ డైరీని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సకాలంలో పాల రైతులకు చెల్లింపులు జరపాలని సూచించారు.

# జీపీ అభివృద్ధి పరిపాలనకు రాజంపేట మైనార్టీ సోదరుల ఘన సన్మానం

- గ్రామాభివృద్దె మా ధ్యేయం..
- రాజాం పేట్ జీపీ అభివృద్ధిలో ముందడుగు.....
- సర్పంచ్ బుర్స పోచయ్య ఆధ్వర్యంలో...


**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :జూన్ 16**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రాజాం పేట గ్రామపంచాయతీలో సర్పంచ్ బుర్సా పోచయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, క్లీనింగ్ పనులు,వివిధ అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ సేవలను అభినందిస్తూ రాజంపేట మైనార్టీ సోదరులు ఘనంగా సన్మానించారు.
అలాగే మైనార్టీలకు సంబంధించిన హుద్ద మజీద్ ఖబ్రస్తాన్‌లో ఉన్న చెట్లు, పొదలను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఖబ్రస్తాన్‌కు రక్షణ కల్పించేందుకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని,మైనార్టీ సోదరులు సర్పంచ్ ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత




ఇస్తున్న సర్పంచ్ పరిపాలనను మైనార్టీ సోదరులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో హుడా మజీద్, సర్దార్ ముబీన్, అబ్దుల్లా,నాసర్, అబ్బు, ముబాషిర్, సలీం, రియాజ్ తదితర మైనార్టీ సభ్యులు పాల్గొని సర్పంచ్ ను శాలువాతో సత్కరించి తమ అభినందనలు తెలియజేశారు.
గ్రామాభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేస్తున్న సర్పంచ్ బుర్సా పోచయ్య నాయకత్వంలో రాజంపేట గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి చెందాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

# కడుపు ఉబ్బరం సమస్యకు నిపుణులు సూచించిన చిట్కాలు ఇవి.. ఎంతో ఉపశమనం కలిగిస్తాయి..

జీర్ణకోశ సమస్యల్లో కడుపు ఉబ్బరం (బ్లోటింగ్) చాలా సాధారణమైంది. కడుపు బిగుసుకుపోయినట్లు, నిండినట్లు అనిపించడం దీని ప్రధాన లక్షణం. కొంతమందికి ఇది స్వల్ప అసౌకర్యంగా ఉండగా, మరికొందరిలో నొప్పికి కూడా కారణమవుతుంది. ఎక్కువగా తినడం, వేగంగా భోజనం చేయడం, మలబద్ధకం, కొన్ని ఆహారాల పట్ల అసహనం లేదా ఇతర జీర్ణవ్యవస్థ సమస్యల వల్ల బ్లోటింగ్ ఏర్పడుతుంది. సాధారణంగా ఈ సమస్య కొంతసేపటి తర్వాత స్వయంగా తగ్గిపోతుంది. అయితే తరచూ బ్లోటింగ్ ఎదురయ్యే వారికి కొన్ని సహజ, వైద్యపరమైన పరిష్కారాలు ఉపశమనం కలిగిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రతి పరిష్కారం వేర్వేరు విధానాల్లో పనిచేస్తుందని, సమస్యకు కారణమైన అంశాన్ని బట్టి ఫలితాలు మారుతాయని సూచిస్తున్నారు.పెప్పర్‌మింట్ ఆయిల్, ఇసబ్‌గోల్..పెప్పర్‌మింట్ ఆయిల్ ను బ్లోటింగ్ ను గ్గించడంలో ఉపయోగపడే ఒక సాధారణ మార్గంగా గుర్తించారు. ఇందులో ఉండే మెంథాల్ పేగుల కండరాలను సడలించడంలో సహాయపడుతుంది. దీంతో జీర్ణవ్యవస్థలో గ్యాస్ సులభంగా కదలడానికి అవకాశం లభించి, కడుపు ఉబ్బరం, ఒత్తిడి, అసౌకర్యం వంటి లక్షణాలు తగ్గే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఐబీఎస్) ఉన్నవారికి ఇది ఉపశమనం కలిగిస్తుంది. ఇసబ్‌గోల్ లేదా సిల్లియం హస్క్ కరిగే పీచుపదార్థానికి మంచి మూలం. ఇది నీటిని పీల్చుకుని మల విసర్జనను క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది. ఇతర కొన్ని పీచు పదార్థాల మాదిరిగా అధిక గ్యాస్‌ను ఉత్పత్తి చేయకుండా, మలబద్ధకం వల్ల కలిగే కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలో దోహదపడుతుంది.ప్రోబయోటిక్స్..ప్రోబయోటిక్స్ పేగుల్లోని మంచి బ్యాక్టీరియాల సమతుల్యతను మెరుగుపరిచే జీవ సూక్ష్మజీవులు. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంతోపాటు పేగుల ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి. కొన్ని



ప్రత్యేక రకాల ప్రోబయోటిక్స్ బ్లోటింగ్, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తాయని అధ్యయనాలు సూచిస్తున్నప్పటికీ, వాటి ప్రభావం ఉపయోగించే రకాన్ని బట్టి మారుతుందని నిపుణులు చెబుతున్నారు. జీర్ణ ఎంజైములు కూడా బ్లోటింగ్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, ప్రోటీన్లను సమర్థంగా జీర్ణం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆహారం పూర్తిగా జీర్ణమైతే పేగుల్లో బ్యాక్టీరియా ద్వారా జరిగే కిణ్వ ప్రక్రియ తగ్గి, గ్యాస్ ఉత్పత్తి, కడుపు నిండిన భావన, భోజనం తర్వాత కలిగే అసౌకర్యం తగ్గే అవకాశం ఉంటుంది.అల్లం టీ..అల్లం టీ కూడా జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి మేలు చేసే సహజ పానీయంగా గుర్తింపు పొందింది. అల్లంలో ఉండే కొన్ని సమ్మేళనాలు పొట్టలో ఆహారం వేగంగా కదలడానికి సహాయపడతాయి. దీంతో భోజనం చేసిన తర్వాత కడుపు నిండిపోయిన భావన, అజీర్ణం, ఒత్తిడి, పైభాగ జీర్ణవ్యవస్థకు సంబంధించిన ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. అయితే బ్లోటింగ్‌కు ఒకే కారణం లేదా ఒకే పరిష్కారం ఉండదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పెప్పర్‌మింట్ ఆయిల్, ఇసబ్‌గోల్, ప్రోబయోటిక్స్, జీర్ణ ఎంజైములు, అల్లం వంటి వాటి ప్రయోజనాలు వేర్వేరు విధాలుగా పనిచేస్తాయి. కాబట్టి సమస్యకు అసలు కారణం ఏమిటో గుర్తించి, అవసరమైతే వైద్యుల సలహాతో సరైన చికిత్స లేదా సప్లిమెంట్లను ఎంచుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# రెండో వన్డేలో కుల్దీప్ యాదవ్ రీఎంట్రీ..




అఫ్గానిస్థాన్‌తో మూడు వన్డేల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. బుధవారం లక్నో వేదికగా జరగనున్న రెండో వన్డేలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు పర్యాటక అఫ్గానిస్థాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి మూడు వన్డేల సిరీస్‌ను ఆఖరి మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో కైవసం చేసుకోవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. తద్వారా ఆఖరి మ్యాచ్‌లో బెంచ్ బలాన్ని పరీక్షించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఈ సిరీస్‌తోనే టీమిండియా వన్డే ప్రపంచకప్ 2027 సన్నాహకాలను ప్రారంభించింది. మెగా టోర్నీకి కావాల్సిన కాంబినేషన్ కోసం ప్రయోగాలు చేస్తామని సిరీస్ ప్రారంభానికి ముందే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు. ఈ క్రమంలోనే రెండో వన్డేలో భారత తుది జట్టులో మార్పులు ఉంటాయనే చర్చ జరుగుతోంది.తొలి మ్యాచ్‌లో సీనియర్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను కాదని హర్ష్‌దూబేను టీమిండియా ఆడించింది. అతను అరంగేట్ర మ్యాచ్‌లోనే (3/47) మూడు వికెట్లతో సత్తా చాటాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చడం, అఫ్గాన్‌తో ఏకైక టెస్ట్‌లో వికెట్లు తీయకపోవడంతో కుల్దీప్ యాదవ్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అరంగేట్ర పేసర్ మానవ్ సుతార్ ఐదు వికెట్లతో సత్తా చాటగా.. కుల్దీప్ యాదవ్ ఆ స్థాయిలో రాణించలేకపోయాడు. కానీ కుల్దీప్ యాదవ్‌కు వన్డేల్లో మంచి రికార్డ్ ఉంది. ఈ క్రమంలోనే అతన్ని రెండో వన్డేల్లో బరిలోకి దించే అవకాశం ఉంది. తొలి వన్డేలో రోహిత్ శర్మ మణికట్టుకు గాయమైంది. మైదానంలోనే చికిత్స తీసుకున్న అతను ఆ తర్వాత ఆట కొనసాగించినా.. శుభ్‌మన్ గిల్‌తో సమన్వయ లోపం కారణంగా రనౌటయ్యాడు. తొడ కండరాల గాయం నుంచి ఇటీవలే కోలుకున్న రోహిత్.. తొలి వన్డేలో చాలా అసౌకర్యంగా కనిపించాడు. దాంతోనే అతను రెండో వన్డే ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. అతనికి విశ్రాంతి ఇస్తే యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు. జైస్వాల్ కూడా చాలా రోజుల నుంచి వన్డే టీమ్‌లో అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు.ధర్మశాల వన్డేలో అరంగేట్రం చేసిన గుర్నూర్ బ్రార్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. మూడు వికెట్లతో అఫ్గాన్ పతనాన్ని శాసించాడు. జట్టులో ఉన్న మరో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్ ప్రిన్స్ యాదవ్ ఆఖరి వన్డే వరకు వేచి చూడాల్సిందే. ఒకవేళ అతనికి అవకాశం ఇవ్వాలనుకుంటే గుర్నూర్ బ్రార్, ప్రసిధ్ కృష్ణలో ఒకరు బెంచ్‌కు పరిమితమవుతారు. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పు జరిగే అవకాశం లేదు.అఫ్గాన్‌తో రెండో వన్డేకు భారత తుది జట్టు(అంచనా) శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ/యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్(కీపర్), వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్‌దూబే, గుర్నూర్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్,ప్రసిధ్ కృష్ణ/ప్రిన్స్ యాదవ్.

# రూ.50కే ఉప్పల్ మ్యాచ్ టికెట్స్..



తెలంగాణలో యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) నిర్వహిస్తున్న టీజీ20 లీగ్ 2026 తొలి సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూన్ 21 నుంచి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా ఈ టోర్నీకి తెరలేవనుంది. అయితే ఈ టోర్నీకి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను శ్రీనిధి యూనివర్సిటీ దక్కించుకుంది. లీగ్ ప్రారంభానికి సమయం దగ్గరపడటంతో అభిమానులను ఆకర్షించడానికి హెచ్‌సీఏ, ఫ్రాంచైజీలు క్యాంపైన్‌ను నిర్వహిస్తున్నాయి. తెలంగాణలో యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) నిర్వహిస్తున్న టీజీ20 లీగ్ 2026 తొలి సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూన్ 21 నుంచి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా ఈ టోర్నీకి తెరలేవనుంది. అయితే ఈ టోర్నీకి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను శ్రీనిధి యూనివర్సిటీ దక్కించుకుంది. లీగ్ ప్రారంభానికి సమయం దగ్గరపడటంతో అభిమానులను ఆకర్షించడానికి హెచ్‌సీఏ, ఫ్రాంచైజీలు క్యాంపైన్‌ను నిర్వహిస్తున్నాయి.ఈ టోర్నీలో 8 జట్లు ఇతర టీమ్స్‌తో ఒక్కో మ్యాచ్ ఆడనున్నాయి. లీగ్ దశ ముగిసే సరికి టాప్-4లో నిలిచిన టీమ్స్ ప్లే ఆఫ్స్ ఆడుతాయి. జులై 11న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. పాలమూరు స్ట్రైకర్, అన్విత ఖమ్మం ఏసెస్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. మంగళవారం బేగంపేట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హెచ్‌సీఏ కార్యదర్శి జీవన్ రెడ్డి, టీజీ20 గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ ఆగం రావు, హెచ్‌సీఏ, ఫ్రాంచైజీల యాజమానులు హాజరయ్యారు. టీజీ20 గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ ఆగం రావు లీగ్ వివరాలను వెల్లడించారు. విజేత జట్టుకు రూ. కోటి నగదు బహుమతి, రన్నరప్‌గా నిలిచిన టీమ్‌కు రూ.50 లక్షలు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు రూ.25 లక్షల చొప్పున ప్రైజ్‌మనీ అందజేస్తామని చెప్పారు. ఉప్పల్ స్టేడియంలో తొలి మ్యాచ్‌కు ముందు వేడుకలు ఉంటాయని చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మ్యూజిక్ కాన్సర్ట్, లేజర్ షో ఉంటుందని చెప్పారు. ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ మినహా.. ఐపీఎల్ రూల్స్ అన్నీ ఈ లీగ్‌లో ఉంటాయని స్పష్టం చేశారు. డిస్ట్రిక్ యాప్‌లో మ్యాచ్‌ల టికెట్లు అందుబాటులో ఉన్నాయని, ఒక్కో టికెట్ ధర రూ.50 నుంచి 100గా నిర్ణయించామని చెప్పారు.ఈ మ్యాచ్‌లన్నీ స్టార్ స్పోర్ట్స్ తెలుగు ఛానెల్‌తో పాటు ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.

# గొడవపై వైభవ్ సూర్యవంశీకి జరిమానా



కేవలం 15 ఏళ్ల వయసు ఉందని చెప్పి ఎలాంటి ప్రవర్తనకైనా మినహాయింపు లభించదు. భారత యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సోమవారం జరిగిన భారత్-ఏ, శ్రీలంక-ఏ జట్ల మధ్య మ్యాచ్ అనంతరం సూర్యవంశీ ఓ శ్రీలంక ఆటగాడితో వాగ్వాదానికి దిగినట్లు, అనంతరం అతడిని తోసినట్లు వీడియోల్లో కనిపించింది. భారత్ సూపర్ ఓవర్‌లో ఓడిపోయిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకోవడంతో మ్యాచ్‌పై చర్చ మొత్తం ఈ వివాదం వైపు మళ్లింది. ఈ ఘటనపై న్యూస్18తో మాట్లాడిన మాజీ అంపైర్ అనిల్ చౌదరి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆటగాళ్లు భౌతికంగా ఒకరినొకరు తాకే పరిస్థితి రావడం సరైంది కాదని, మ్యాచ్ నిర్వహించిన ఫీల్డ్ అంపైర్లు కూడా పరిస్థితిని మరింత సమర్థంగా నియంత్రించాల్సి ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఐసీసీ నిబంధనలు ఏమంటున్నాయి ఇప్పటివరకు అంతర్జాతీయ క్రికెట్ మండలి అధికారిక ప్రకటన విడుదల చేయకపోయినా, ఈ ఘటనను ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12 కింద పరిశీలించే అవకాశం ఉంది. ఈ నిబంధన ప్రకారం మ్యాచ్ సమయంలో ఆటగాడు, సపోర్ట్ స్టాఫ్, అంపైర్, మ్యాచ్ రిఫరీ లేదా ఇతర వ్యక్తితో అనుచితంగా తాకడం ఉల్లంఘనగా పరిగణిస్తారు. అనిల్ చౌదరి ప్రకారం, వీడియోలో ఆటగాళ్ల మధ్య భౌతిక ఘర్షణ జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తోందని, ఇప్పుడు ఈ వ్యవహారంలో మ్యాచ్ రిఫరీ పాత్ర కీలకంగా మారుతుందని చెప్పారు. మ్యాచ్ రిఫరీ ప్రదీప్ జయప్రకాశన్ ఈ అంశంపై త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. నిర్ణయం ఎలా తీసుకుంటారు ఈ ఘటన వెనుక అసలు కారణాలు ఏమిటి, దాగడం వెనుక ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేదా అనుకోకుండా జరిగిందా, దాన్ని నివారించే అవకాశం ఉందా వంటి అంశాలను మ్యాచ్ రిఫరీ పరిశీలిస్తారు. అంపైర్ల నివేదికను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. అలాగే క్రికెట్ రూల్స్ తీవ్రత ఎంత, ఎదుటి ఆటగాడికి గాయమైందా లేదా, వివాదం ఎంతవరకు వెళ్లింది వంటి అంశాలు కూడా తుది నిర్ణయాన్ని ప్రభావితం చేస్తాయి. సూర్యవంశీకి ఎలాంటి శిక్ష పడొచ్చు అనిల్ చౌదరి అభిప్రాయం ప్రకారం, ఈ ఘటనను ఉల్లంఘనగా నిర్ధారిస్తే వైభవ్ సూర్యవంశీపై మ్యాచ్ ఫీజులో 50 శాతం వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అదనంగా ఒకటి లేదా రెండు డీమెరిట్ పాయింట్లు కూడా ఇవ్వవచ్చు. తక్కువ తీవ్రత కలిగిన కేసుల్లో అధికారిక హెచ్చరిక లేదా మందలింపు విధించే అవకాశమూ ఉంది. ఒక ఆటగాడు 12 నెలల వ్యవధిలో నాలుగు డీమెరిట్ పాయింట్లు సంపాదిస్తే మ్యాచ్‌ల నుంచి సస్పెన్షన్ విధించే అవకాశం ఉంటుంది. అసలు ఏమి జరిగింది సూపర్ ఓవర్‌లో భారత్-ఏ జట్టుకు 17 పరుగుల లక్ష్యం లభించింది. అయితే సూర్యాంశ్ షెడ్గే, వైభవ్ సూర్యవంశీ జోడీ కేవలం 9 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో శ్రీలంక-ఏ జట్టు విజయం సాధించింది. మ్యాచ్ ముగిసిన తర్వాత మైదానం విడిచివెళ్తున్న సమయంలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం జరిగినట్లు సమాచారం. ఆ సమయంలో సూర్యవంశీ ప్రత్యర్థి బౌలర్ వైపు దూసుకెళ్లి, మధ్యలో జోక్యం చేసుకున్న మరో ఆటగాడిని కూడా తోసినట్లు తెలుస్తోంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సీనియర్ ఆటగాళు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది.

# భారత 'ఏ' జట్టులోకి అశోక్ శర్మ



శ్రీలంకలో జరుగుతున్న ముక్కోణపు సిరీస్‌లో భారత 'ఏ' జట్టులోకి గుజరాత్ టైటాన్స్ పేసర్ అశోక్ శర్మ ఎంపికయ్యాడు. భుజం గాయంతో టోర్నీకి దూరమైన యుధ్వీర్ సింగ్ స్థానంలో బీసీసీఐ ఇతడిని ఎంపిక చేసింది. ఐపీఎల్ 2026లో గంటకు 154.2 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసి అశోక్ శర్మ అందరి దృష్టిని ఆకర్షించాడు. జూన్ 17న అఫ్ఘానిస్థాన్ 'ఏ' జట్టుతో జరగబోయే కీలక మ్యాచులో ఇతడు బరిలోకి దిగే అవకాశం ఉంది. శ్రీలంకలో ముక్కోణపు సిరీస్ ఆడుతున్న భారత- జ ఏట్టులోకి కొత్త ప్లేయర్ చేరనున్నాడు. ఈ మేరకు గాయపడిన యధ్వీర్ సింగ్ స్థానంలో గుజరాత్ టైటాన్స్ పేసర్ అశోక్ శర్మ ను బీసీసీఐ ఎంపిక చేసింది. దీంతో అతడు తక్షణమే శ్రీలంకకు బయలుదేరి వెళ్లనున్నాడు. ఇప్పటికే ఈ ట్రై సిరీస్‌లో మూడు మ్యాచులలో రెండు ఓటములతో భారత్-ఏ ఫైనల్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇలాంటి సమయంలో అశోక్ శర్మ చేరిక జట్టుగా బలంగా మారుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్ వ్యూయర్‌షిప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. టీవీ, డిజిటల్ వేదికలపై కలిపి ఏకంగా 120 కోట్ల మంది ఈ లీగ్‌ను వీక్షించినట్లు అధికారిక ప్రసారకర్త 'జియో హాట్‌స్టార్' వెల్లడించింది.

ఆర్‌సీబీ వరుసగా రెండోసారి టైటిల్ గెలిచిన గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను రికార్డు స్థాయిలో 40 కోట్ల మంది వీక్షించారు. డిజిటల్ వేదికలపై ప్రాంతీయ భాషల కంటెంట్ వాటా ఏకంగా 33% పెరిగింది. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్ వ్యూయర్‌షిప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. టీవీ, డిజిటల్ వేదికలపై కలిపి ఏకంగా 120 కోట్ల మంది ఈ లీగ్‌ను వీక్షించినట్లు అధికారిక ప్రసారకర్త 'జియో హాట్‌స్టార్' వెల్లడించింది. ఆర్‌సీబీ వరుసగా రెండోసారి టైటిల్ గెలిచిన గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను రికార్డు స్థాయిలో 40 కోట్ల మంది వీక్షించారు. డిజిటల్ వేదికలపై ప్రాంతీయ భాషల కంటెంట్ వాటా ఏకంగా 33% పెరిగింది. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్ వ్యూయర్‌షిప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది.

# న్యూజిలాండ్‌తో డ్రా చేసుకున్న ఇరాన్

- ఈజిప్ట్‌తో 1-1తో డ్రా అయిన బెల్జియం
- సౌదీ అరేబియా, ఉరుగ్వే మ్యాచ్ డ్రా




ఫిఫా వరల్డ్‌కప్ 2026లో తొలి మ్యాచ్‌ల నుంచే అనూహ్య ఫలితాలు నమోదవుతున్నాయి. సోమవారం మూడు మ్యాచ్‌లు జరగ్గా, అన్నీ కూడా డ్రానే అయ్యాయి. అయితే ఈ మెగా టోర్నీకి ముందు రాజకీయ వివాదాలు, నిరసనలతో వార్తల్లో నిలిచిన ఇరాన్ జట్టు, మైదానంలోనూ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంది. ప్రపంచకప్‌లో అట్టడుగు ర్యాంక్‌లో ఉన్న న్యూజిలాండ్‌తో ఇరాన్ 2-2తో డ్రా కావడంతో నాకౌట్ అవకాశాలకు తొలి మ్యాచ్‌లోనే ఎదురుదెబ్బ తగిలింది. మరోవైపు బెల్జియం, ఉరుగ్వే వంటి జట్లు కూడా తమ తొలి మ్యాచ్‌ల్లో విజయం సాధించలేకపోయాయి.లాస్ ఏంజెలెస్‌లో జరిగిన గ్రూప్-జి మ్యాచ్‌లో ఇరాన్ రెండుసార్లు వెనుకబడినా పోరాడి 2-2తో డ్రా చేసుకుంది. మ్యాచ్ ఏడో నిమిషంలోనే న్యూజిలాండ్ ఆధిక్యంలోకి వెళ్లింది. క్రిస్ వుడ్ ఇచ్చిన పాస్‌ను ఎలిజా జస్ట్ అద్భుతంగా గోల్‌గా మలిచాడు. ఆరంభ షాక్ నుంచి కోలుకున్న ఇరాన్ ఎటాక్ పెంచింది. స్టార్ ఫార్వర్డ్ మెహదీ తారెమీ చేసిన ప్రయత్నం పోస్టును తాకి బయటకు వెళ్లింది. చివరకు 32వ నిమిషంలో రామిన్ రెజాయియాన్ సమం చేశాడు. అయితే ఆ తర్వాత మరోసారి ఎలిజా జస్ట్ గోల్ చేసి న్యూజిలాండ్‌కు ఆధిక్యం అందించాడు. ఇరాన్ ఓటమి దిశగా సాగుతున్న సమయంలో మహమ్మద్ మొహెబీ 64వ నిమిషంలో హెడ్డర్‌తో గోల్ చేసి స్కోరును 2-2గా మార్చాడు. చివరి అరగంటపాటు ఇరాన్ ఎటాక్స్ చేసినా విజయం అందుకోలేకపోయింది. దీంతో ప్రపంచకప్ నాకౌట్ దశకు తొలిసారి చేరాలన్న ఇరాన్ ఆశలకు తొలి మ్యాచ్‌లోనే గట్టి దెబ్బ తగిలింది. ఇరాన్ మ్యాచ్‌కు ముందు, తర్వాత రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వందలాది మంది నిరసనకారులు స్టేడియం వెలుపల ఆందోళనలు నిర్వహించారు. ఆ జట్టు ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం లేదని వారు ఆరోపించారు.

# శ్రీలంక ఆటగాళ్లే హద్దులు దాటారు..

## వైభవ్‌కు అండగా నిలిచిన తిలక్ వర్మ

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా శ్రీలంకతో ఏతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ సహనం కోల్పోయి ప్రత్యర్థి ఆటగాళ్లతో గొడవకు దిగిన సంగతి తెలిసిందే. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలైంది. సూపర్ ఓవర్ ముగిసిన అనంతరం బయటకు వెళ్లే సమయంలో వైభవ్ సూర్యవంశీని శ్రీలంక ఆటగాళ్లు ఏదో అనగా.. అతను వారిపైకి దూసుకెళ్లాడు. ఓ ఆటగాడిని తన చేతులతో నెట్టేసాడు. అంపైర్లు, శ్రీలంక వికెట్ కీపర్ జోక్యం చేసుకొని ఇద్దర్ని విడదీసారు. ఈ ఘటన నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీపై ఐసీసీ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.మరోవైపు 15 ఏళ్ల వయసులోనే సహనం కోల్పోయి ప్రత్యర్థి ఆటగాళ్లతో గొడవపడిన వైభవ్ సూర్యవంశీని మాజీ క్రికెటర్లు తప్పుబట్టారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండి ఆటపై ఫోకస్ పెట్టాలని హితవు పలికారు.అయితే ఈ విమర్శల నేపథ్యంలో కొందరు ఆకతాయిలు.. వైభవ్ సూర్యవంశీకి అండగా ఫేక్ పోస్ట్‌లు క్రియేట్ చేసి వైరల్ చేశారు. భారత్-ఏ కెప్టెన్ తిలక్ వర్మ అండగా నిలిచినట్లు ఓ ఫేక్ వార్త సృష్టించారు. ఈ మ్యాచ్ అనంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడుతూ తిలక్ వర్మ.. వైభవ్ సూర్యవంశీకి అండగా నిలిచాడనేది ఆ వార్త. ఈ పోస్ట్ ప్రకారం.. 'మ్యాచ్ ఆసాంతం శ్రీలంక ఆటగాళ్లు మమ్మల్ని నిరంతరం దూషిస్తూనే ఉన్నారు. చివరకు అంపైర్లు కూడా కొన్ని నిర్ణయాలు వారికి అనుకూలంగా తీసుకున్నారు. మేం వాటన్నింటినీ పట్టించుకోకుండా ఆటపై మాత్రమే ఫోకస్ పెట్టాం. కానీ, వైభవ్ డ్రెస్సింగ్ రూమ్‌కు తిరిగి వెళ్తున్న సమయంలో శ్రీలంక ఆటగాళ్లలో ఒకరు అనవసరంగా అతన్ని దూషించాడు. అది హద్దులు దాటడమే. దానికి వైభవ్ సూర్యవంశీ గట్టిగా బదులిచ్చాడు. అతను చేసింది సరైన పనే'అని తిలక్ వర్మ అన్నట్లుగా ఫేక్ పోస్ట్‌ను క్రియేట్ చేశారు. అయితే ఈ మ్యాచ్ అనంతరం తిలక్ వర్మ ఏ బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడలేదు. వైభవ్ సూర్యవంశీ గొడవ గురించి కూడా మాట్లాడలేదు. కానీ ఇది నిజమేనని పొరబడి



కొందరు నెటిజన్లు ఈ పోస్ట్‌ను షేర్ చేస్తున్నారు.తిలక్ వర్మనే కాకుండా అతని చిన్న నాటి కోచ్ కూడా వైభవ్ సూర్యవంశీకి అండగా మాట్లాడినట్లు కూడా ఫేక్ పోస్ట్ క్రియేట్ చేశారు. 'నేను వైభవ్ సూర్యవంశీకి ఏడేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి కోచింగ్ ఇస్తున్నాను. అతని ప్రవర్తన గురించి నాకు బాగా తెలుసు. అసలు ఏం జరిగిందో తెలుసుకోకుండానే ప్రజలు అతనిపై ఒక నిర్ణయానికి వచ్చేస్తున్నారు. నిన్న రాత్రి నేను వైభవ్‌తో మాట్లాడాను. మ్యాచ్ ఆసాంతం శ్రీలంక ఆటగాళ్లు తనను నిరంతరం దూషించారని, చివరికి తనపై వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా చేశారని అతను నాతో చెప్పాడు. అతను చాలా సేపటి వరకు ప్రశాంతంగానే ఉన్నాడు, కానీ ఎవరికైనా ఒక పరిమితి ఉంటుంది. పదే పదే రెచ్చగొట్టడం వల్లే అతను అలా స్పందించాల్సి వచ్చింది. అతనిని విమర్శించే బదులు, మనం అతనికి అండగా నిలవాలి. అలాగే ఏదైనా ఒక నిర్ణయానికి వచ్చే ముందు పూర్తి విషయాన్ని అర్థం చేసుకోవాలి.'అని వైభవ్ సూర్యవంశీ చిన్ననాటి కోచ్ చెప్పినట్లు ఓ ఫేక్ పోస్ట్ క్రియేట్ చేశారు.



## సూర్యతో నెల్సన్ మూవీకి ప్లాన్

నటుడు సూర్య 50వ చిత్రానికి 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తారా? అనేది కోలీవుడ్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం నెల్సన్, రజనీకాంత్‌తో 'జైలర్ 2' పనుల్లో బిజీగా ఉన్నారు. అయితే 'సూర్య 50' కోసం వీరిద్దరూ కలిసి పని చేయనున్నట్లు సమాచారం. ఈ మైలురాయి చిత్రాన్ని ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీయాలని ప్లాన్. ఈ ప్రాజెక్ట్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించే అవకాశం ఉందని, దీనికి అనిరుధ్ సంగీతం అందిస్తారని టాక్. నెల్సన్ కామెడీ స్టైల్‌కి, సూర్య ఎనర్జీ తోడైతే థియేటర్లలో నవ్వులే నవ్వులని ఫ్యాన్స్ అంచనా. నెల్సన్ ప్రస్తుతం 'జైలర్ 2' ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ఉన్నారు. దీంతో 'సూర్య 50' సెట్స్ పైకి వెళ్లేందుకు ఇంకా టైమ్ పడుతుంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. నెల్సన్-సూర్య కాంబో కుదిరితే తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొంటాయి.

# విశ్వంభర విడుదల తేదీపై సందిగ్ధత

## అధికారికంగా ప్రకటించని మేకర్స్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న భారీ సోషియో-ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'విశ్వంభర' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే సినిమా విడుదల తేదీ విషయంలో కొనసాగుతున్న అనిశ్చితి మెగా ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే అంశంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్‌ను మరోసారి ఫాంటసీ ప్రపంచంలో చూడబోతున్నామని అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అయితే షూటింగ్ పూర్తయినప్పటికీ విడుదల తేదీపై ఇంకా స్పష్టత లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మొదట ఈ చిత్రాన్ని జూలైలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. ఆ తర్వాత ఆగస్టు రిలీజ్‌పై కూడా వార్తలు వినిపించాయి. కానీ చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడంతో ఆ వార్తలన్నీ కేవలం ఊహాగానాలు గానే మిగిలిపోయాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'విశ్వంభర'ను ఈ ఏడాది దసరా కానుకగా విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు తెలుస్తోంది. దసరా సీజన్‌కు భారీ చిత్రాలకు మంచి మార్కెట్ ఉండటంతో ఈ పండుగను లక్ష్యంగా పెట్టుకున్నారని టాక్ వినిపిస్తోంది.దీనికి ప్రధాన కారణం రాబోయే నెలల్లో టాలీవుడ్‌లో భారీ చిత్రాలు క్యూ కడుతుండడం. డిసెంబర్ నుంచి వరుస స్టార్ హీరోల సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి. అలాగే 2027 సంక్రాంతి, సమ్మర్ సీజన్లు కూడా ఇప్పటికే పలు క్రేజీ ప్రాజెక్టులతో బుక్ అయ్యాయి. దీంతో 'విశ్వంభర'కు సరైన విడుదల తేదీ ఎంపిక చేయడం మేకర్స్‌కు సవాలుగా మారిందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

---------------




# కల్కి సీక్వెల్‌లో ఆలియా భట్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన సైన్స్ ఫిక్షన్ వండర్ 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. పురాణాల నేపథ్యంతో తెరకెక్కిన ఈ విజువల్ వండర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాల నటన ఈ సినిమాను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రస్తుతం ఈ భారీ బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'కల్కి-2' కూడా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే 'కల్కి' ఫ్రాంచైజీ నుంచి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గతంలో మొదటి భాగంలో నటించిన దీపికా పదుకొనె కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆలియా భట్ దీపికా పోషించిన 'సుమతి' పాత్రను చేయడం లేదని తెలుస్తుంది. ఈ సినిమాలో వచ్చే ఒక పవర్‌ఫుల్ స్పెషల్ రోల్‌లో ఆమె కనిపించనున్నట్లు సమాచారం. మరింత షాకింగ్ విషయమేమిటంటే.. ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్‌ను కూడా సైలెంట్‌గా పూర్తి చేసిందని టాక్. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన ఆలియా.. ఇప్పుడు ఈ క్రేజీ సైన్స్ ఫిక్షన్ సీక్వెల్‌లో భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ అలియా ఎంట్రీపై త్వరలోనే వైజయంతీ మూవీస్ టీమ్ నుండి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

------



# 19న రానున్న మా ఇంటి బంగారం

'మా ఇంటి బంగారం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఆమె ప్రధాన పాత్రధారిగా నటించిన ఈ సినిమాని నందినీ రెడ్డి తెరకెక్కించిన సంగతి తెలిసిందే. రాజ్ నిడిమోరు, సమంత, హిమాంక్ దువ్వూరు నిర్మించారు. దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 19న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుకని నిర్వహించారు. దర్శకులు దేవా కట్టా, డీకే, రాహుల్ రవీంద్రన్, నిర్మాతలు డి.సురేశ్‌బాబు, వై రవిశంకర్, స్వప్న దత్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటి సమంత మాట్లాడుతూ.. 'ఈ సినిమాతో కచ్చితంగా ఒకొక్కర్ని ప్రేమతో కొడతా. దీన్ని మేమంతా చాలా ప్రేమతో చేశాం. ఇప్పటి వరకు నటిగా నా కెరీర్ చాలా సాఫీగా సాగిపోయింది. కానీ, నటిగా, నిర్మాతగా ఉండటంలో ఉన్న కష్టమేంటన్నది నాలుగైదు రోజులుగా అర్థమవుతోంది. సమష్టి కృషి వల్లే ఈ చిత్రం సాధ్యమైంది. ఈ సినిమాలో నేను చాలా సహజంగా నటించానంటే దానికి ప్రధాన కారణం దీంట్లో ఉన్న సంభాషణలే. ఇందులో నేను చీరలో ్ ÷ట్లు చేశాను. చాలా కష్టంగా అనిపించింది. దీంట్లో యాక్షన్ సన్నివేశాలన్నీ అలరిస్తాయి. ఈ సినిమాలో ప్రతిఒక్కరూ అద్భుతంగా నటించారు' అన్నారు. 'నా జీవితంలో ఈ సినిమాకి పడినంత కష్టం ఏ చిత్రానికి పడలేదు. సమష్టి కృషితో దీన్ని ఆరు నెలల్లో పూర్తి చేయగలిగాం. సమంత, రాజ్ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని నమ్ముతున్నా. ఈ నెల 19న మీకు నచ్చిన సామ్‌ని పది రెట్లు గొప్పగా తెరపై చూస్తారు' అన్నారు దర్శకురాలు నందినీ రెడ్డి. ఈ కార్యక్రమంలో చిన్మయి, దిగంత్, ఆనంద్, హిమాంక్, శ్రీలక్ష్మి, గవిరెడ్డి, పొనీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

--------------




# 'బిచ్చగాడు' కంటే 'వంద దేవుళ్ళు' పెద్ద హిట్ కావాలి: నిహారిక కొణిదెల



"'బిచ్చగాడు' చిత్రం సాధించిన విజయం కంటే 'వంద దేవుళ్ళు' ఇంకా పెద్ద విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ నటి, నిర్మాత నిహారిక కొణిదెల ఆకాంక్షించారు. విజయ్ ఆంటోని హీరోగా నటించిన 'వంద దేవుళ్ళు' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిహారిక, సినిమాపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా నిహారిక మాట్లాడుతూ.. "ఈ చిత్రాన్ని నేను ఇప్పటికే చూశాను. అమ్మలోనూ ఒక అమ్మాయి ఉంటుందనే పాయింట్‌ను దర్శకుడు శశి అద్భుతంగా చూపించారు. విజయ్ ఆంటోని గారు మంచి నటుడే కాకుండా గొప్ప వ్యక్తి. ఆయనతో మాట్లాడాక గౌరవం మరింత పెరిగింది. అమ్మను ప్రేమించే ప్రతిఒక్కరూ ఈ సినిమాను తప్పక చూడాలి" అని ప్రశంసించారు.హీరో విజయ్ ఆంటోని మాట్లాడుతూ.. "దర్శకుడు శశి ఈ కథ చెప్పినప్పుడు కన్నీళ్లు ఆపుకోలేకపోయాను. ఈ చిత్రంతో ఆయన నాకు మరో కొత్త జీవితాన్ని ఇచ్చారు," అని అన్నారు. దర్శకుడు శశి స్పందిస్తూ, "'బిచ్చగాడు' చిత్రానికి ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. అమ్మను దేవతలా చూస్తే అది 'బిచ్చగాడు' అయితే, అమ్మను ఒక సాధారణ మనిషిలా చూస్తే 'వంద దేవుళ్ళు'" అని వివరించారు.ఫాతిమా విజయ్ ఆంటోని సమర్పణలో, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామంజనేయులు జవ్వాజీ నిర్మించిన ఈ చిత్రంలో స్వాసిక, అజయ్ ధీషన్, లిజోమోల్ జోస్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# వారణాసి బిజీలో మహేశ్‌బాబు

## సందీప్ వంగాతో మూవీపై అప్పడే క్లారిటీ

సూపర్ స్టార్ మహేశ్ బాబు, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో సినిమా రాబోతోందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై ఈ క్రేజీ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. మహేశ్ బాబు ప్రస్తుతం రాజమౌళితో చేస్తున్న 'వారణాసి', సందీప్ వంగా కమిట్ అయిన 'స్పిరిట్', 'యానిమల్ పార్క్' ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ఈ కాంబో సెట్ అయ్యే అవకాశం ఉందని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. నిజానికి వీరిద్దరి కలయికలో సినిమా రావడం ఇదే మొదటి ఆలోచన కాదు. గతంలో ఏషియన్ సినిమాస్ నిర్మాణంలోనే మహేశ్, సందీప్ వంగా కలిసి 'డెవిల్' అనే సినిమా చేయాల్సి ఉంది. ఆ సమయంలో ఇద్దరికీ ఈ నిర్మాణ సంస్థ అడ్వాన్స్‌లు కూడా ఇచ్చినట్లు సమాచారం. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. అప్పటి నుంచి ఈ ఇద్దరి కాంబినేషన్ కోసం టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మహేశ్ 'వారణాసి' చిత్రం ముగిసిన తర్వాతే ఈ ప్రాజెక్ట్‌పై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరి నిజంగానే ఈ కాంబో సెట్ అవుతుందో లేదో చూడాలి.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com